ప్రతి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
సోమవారం 7-4-2025
పేజీలు: 17



# అంబికాబాగ్‌లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

విశాఖపట్నం, ఏప్రిల్ 6 (మేజర్ న్యూస్): శ్రీరామనవమి సందర్భంగా నగరంలోని అంబికా బాగ్ నందు గల శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానంలో సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. నిన్న ఉదయం ఐదు గంటల నుంచి 8 గంటల వరకూ స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు, 10:00 గం. నుంచి 12:00గం. వరకు దేవస్థానం వేద పండితులు ఎం భీమశంకర శాస్త్రి, సిహెచ్ ఎల్ ఎన్ అవధానుల పంచముఖి శర్మ, దేవాలయ అర్చకులు పివి బాలసుబ్రమణ్యాచార్యులు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి భక్తులు భారీగా తరలివచ్చారు కళ్యాణం అనంతరం ఐదువేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం యొక్క దత్తత దేవాలయం అయిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం అంబికా బాగ్ లో గత నెల 30న ప్రారంభించబడినది. ఉదయం జరిగిన పంచామృత అభిషేకంలో 54 మంది భక్తులు పాల్గొనగా కళ్యాణ మహోత్సవంలో 272 జంటలు పాల్గొన్నారు, తదుపరి స్వామి వారి పానకము వడపప్పు కళ్యాణ తలంబ్రాలు పంపిణీ చేశారు. ఈరోజు ఉదయం ఎనిమిది గంటల ముప్పై నిమిషాలకు శ్రీ స్వామివారి పట్టాభిషేకం నిర్వహించడం జరుగుతుంది . ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ కే శోభారాణి మరియు దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.



# శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం ఏప్రిల్ 6 (మేజర్ న్యూస్): శ్రీకాకుళం పట్టణంలోని అరసవల్లి శ్రీశైన వీధిలో వెలసిన ప్రముఖ దేవాలయం శ్రీ రామాలయంలో శ్రీరామనవమని పురస్కరించుకొని దేవాలయంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ కూడా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేద మంత్రాలు మంగళ వాయిద్యాలతో కేంద్రమంత్రికి, శాసనసభ్యులుకు. స్వాగతం పలికారు అనంతరం స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హిందూ



సాంప్రదాయంలో శ్రీరామునికి ఓ ప్రత్యేక స్థానం ఉందని, సాంప్రదాయం సాంస్కృతి హిందూ ధర్మం గొప్పదని అటువంటి భారతావనిలో శ్రీరాముని జీవిత చరిత్ర అందరికీ ఆదర్శమని తెలిపారు.

రాముల వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# నేడు గిరిజన గ్రామాల్లో పవన్ పర్యటన



విశాఖపట్నం, ఏప్రిల్ 6 (మేజర్ న్యూస్): గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం సరికొత్త కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. 'అడవి తల్లి బాట' పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో రోడ్లను అభివృద్ధి చేసేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో అడుగులు పడబోతున్నాయి. దీని నిమిత్తం అల్లూరు సీతారామరాజు జిల్లాలో రెండు రోజులపాటు ఉప ముఖ్యమంత్రి పవన్ పర్యటించ నున్నారు. 7వ తేదీ ఉదయం విశాఖపట్నం విమానా శ్రయం నుంచి నేరుగా అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం పెదపాడు గ్రామానికి చేరు కుంటారు. పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించడంతో పాటు అడవి తల్లి బాట పేరిట చేపట్టే రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి అక్కడే బహిరంగ సభలో పాల్గొంటారు. 8వ తేదీ ఉదయం అరకు మండలం, సుంకరమిట్ట చేరుకుని అక్కడ నిర్మించిన ఉడెన్ బ్రిడ్జికి ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడి నుంచి విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు చేరుకుంటారు. అక్కడ ఎకో టూరిజంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. రాష్ట్రంలో పర్యటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. గిరిజన గ్రామాల మధ్య అనుసంధాన రోడ్ల అభివృద్ధి, రాష్ట్రంలో ఎకో టూరిజం ప్రోత్సాహంపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రధానంగా దృష్టి సారించనున్నారు.

# ఆయన సీతయ్య - ఎవరిమాటా వినరు !

- మెరకముడిదాం తహసీల్దార్ పై ప్రశంసలు, విమర్శలు!
- ప్రజాపక్షమే అభిమతంగా అడుగులు వేస్తున్న అధికారి
- టార్గెట్ చేస్తున్న పొలిటీషియన్లు
- అర్థంచేసుకోలేక ఆయనపై రుసరుసలు
- ఒక పక్క టార్గెట్ చేసిన వైసీపీ నాయకులు
- బదిలీకి పావులు కదుపుతున్న అధికార పార్టీ శ్రేణులు!



మెరకముడిదాం ఏప్రిల్ 6 (మేజర్ న్యూస్): " ముందుకు వెళితే నుయ్యి - వెనుక్కు వెళ్తే గొయ్యి" పల్లెటూళ్లలో ఇప్పటికీ వాడుకలో ఉన్న ఈ సామెత మెరకముడిదాం తహసీల్దార్ ఆజూ రఫీ జాన్ కు అక్షరాలా వర్తిస్తుందని చెప్పవచ్చు. ఇరుపక్షాల మధ్య పడి ఉద్యోగ పరంగా నలిగిపోతున్నట్లు బోగట్ట. రాజకీయాలకు అతీతంగా పనిచేయడమే దీనికి కారణమని ఇక్కడి ప్రజలు చెప్పుకుంటారు. కొందరైతే ఈయన్ను "సీతయ్య - ఎవరిమాట వినడు" అనికూడా అంటుంటారు. ఈయనకు ముందు ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ తో తాము ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం వచ్చిందే తడవుగా... అ రఫీ జాన్ ను తహసీల్దార్ గా ఏరి కోరి తెచ్చుకున్నారు. అదేం చిత్రమో గానీ, కొద్ది రోజులకే ఆయన్ను తిరిగి సాగనంపడానికి ప్రయత్నాలు ముమ్మరంగా మొదలుపెట్టారు. కానీ పైనుంచి ఆయన్ను అతీత శక్తులు ఏవో కాపాడుతూనే వస్తున్నాయని పబ్లిక్ టాక్. మండల రాజకీయాల్లో ఇప్పుడిది హాట్ టాపిక్ గా మారింది. ఇంతకీ ఏమిటీ డిస్టబెన్స్ అని ఆరా తీస్తే మా మాట ఆయన వినడంలేదని సమాధానం! అలాగని, ఆయన వైసీపీ మనిషా అంటే కానేకాదు. వారికి కూడా కొరకరాని కొయ్యిలా మారారు. శనివారం జరిగిన మండల సమావేశం లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్నశ్రీను)చేసిన తీవ్ర వ్యాఖ్యలే ఇందుకు ఉదాహరణ గా నిలుస్తున్నాయి. ఈయన ఎప్పుడు ఇక్కడినుంచి వెళ్లిపోతారా అని వైయస్సార్ పార్టీ నేతలు కూడా ఎదురు చూస్తున్నారు. మరి ఎమ్మార్వో టీడీపీ పక్షమూ కాక, వైసీపీ పక్షమా! కాక ఎవరి పక్షం. ఈయన ఎవరి మనిషి అని సాధారణ ప్రజానీకానికి జుట్టు పీక్కున్నంత పనవుతోంది. కట్ చేస్తే... ఈయన ప్రభుత్వ పక్షం. ప్రజాపక్షం. పార్టీతో సంబంధం లేకుండా ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వ నిబంధనలను పాటించడమే ఈయనకు రూల్స్ అని తెలుస్తోంది. ప్రభుత్వ ఉత్తర్వుల్లోని విధివిధానాలను తూచా తప్పకుండా అమలుచేయడమే నా కర్తవ్యం అంటూ విధుల్లోఎమ్మార్వో ముందుకు వెళుతున్నట్లు తెలుస్తోంది. వాటికి వ్యతిరేకంగా ఒక్క ఆడుగు కూడా ముందుకు వెయ్యడం (తరువాయి 2వ పేజీలో)

# విషవాయువులు పీల్చి ఫార్మా టెక్నీషియన్ మృతి

## మృతుని కుటుంబానికి 50 లక్షలు నష్టపరిహారం



**పరవాడ ,ఏప్రిల్ 6 , మేజర్ న్యూస్:** విశాఖపట్నం సిటీ లిమిటెడ్ రాంకీ సిఈటిపి లో ల్యాబ్ టెక్నీషియన్ చీపురుపల్లి అప్పలనాయుడు అర్ధరాత్రి శాంపిల్స్ సేకరిస్తుండగా గాడమైన వాయువులు పీల్చడం వలన సక్రమమైన మాస్కులు లేకపోవడంతో కార్మికుడు మృతి చెందాడు. మృతుడు తానం గ్రామానికి చెందిన వాడు . మృతిచెందిన టెక్నీషియన్ అప్పలనాయుడు కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని పలువురు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు నాయకులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు . మృతుని కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించటానికి కుదిరిన ఒప్పందం ఫార్మా సిటీలో విశాఖ ఫార్మసిటీ లిమిటెడ్ రాంకీలో శనివారం అర్ధరాత్రి ఇది నిర్వహణలో శాంపిల్స్ సేకరిస్తూ రసాయనిక వాయువులను పీల్చడం వలన మృతిచెందిన చీపురుపల్లి అప్పలనాయుడు కుటుంబానికి రాంకీ యాజమాన్యం 50 లక్షల నష్టపరిహారం చెల్లించడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు.దహన సంస్కారాలు నిమిత్తం ఒక లక్ష రూపాయలు తక్షణమే చెల్లించారు. అప్పలనాయుడు పిల్లలకు ఇంటర్మీడియట్ వరకు కార్పొరేట్ విద్య అందించడానికి అలాగే అప్పలనాయుడు భార్యకి శాశ్వత ఉపాధి కల్పించడానికి యాజమాన్యం అంగీకరించింది. గ్రూప్ ఇన్సూరెన్స్ మరో 10 లక్షలు చెల్లించటానికి చట్ట ప్రకారం రావలసిన అన్నీ చెల్లించడానికి యాజమాన్యం ప్రతినిధులు అంగీకరించారు. ఈ చర్చల్లో మాజీ జెడ్పిటిసి పైల జగన్నాథరావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరి వెంకటరమణ, జడ్పిటిసి పిఎస్ రాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ, గ్రామ పెద్దలు వర్రి వసంత, ఆర్. గోపాలకృష్ణ, యాజమాన్య ప్రతినిధులు గిరిధర్ బక్షి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సరైన భద్రతా పరికరాలు ఇవ్వకుండా ఫార్మా ఉద్యోగుల ప్రాణాలు తీస్తున్న పరిశ్రమలపై కఠిన చర్యలు చేపట్టాలని ప్రజల కోరుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఫార్మాసిటీలో ప్రమాదాలు జరుగుతున్నాయి. పరిశ్రమల్లో కార్మికులు ఉద్యోగులు మృతి చెందితే నష్టపరిహార వ్యక్తి చేతులు దులుపుకుంటున్న యాజమాన్యాలు మాత్రం పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులకు రక్షణకు సరైన చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటుగా మారింది. కుటుంబ యజమాని అకస్మాత్తుగా మరణిస్తే ఆ కుటుంబానికి ఎంత నష్టపరహారం ఇచ్చిన వారు లేని లోటు తీర్చలేనిది. పరిశ్రమ యాజమాన్యాలు తమ ఉద్యోగులను కార్మికులను బానిసలుగా చూస్తున్నారూ తప్ప వారితో బాధ్యతగా పని చేయించుకుందాం అని మాత్రం అనుకోవడం లేదు. దీనివల్లనే కార్మికులకు అవసరమైన సరైన భద్రతా పరికరాలు అందించకుండా కాలయాపన చేయడం ఆనక ప్రమాదం జరిగితే నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడంతో తమ పని అయిపోతుందని అనుకుంటున్నారు .పరిశ్రమలలో ఉద్యోగులు కార్మికులు ప్రమాదాల కారణంగా మృతి చెందితే వారి కుటుంబాలకు నష్ట పరిహారం ఇవ్వడంతో పాటు పరిశ్రమ యాజమాన్యాలను కఠినంగా శిక్షిస్తే ప్రమాదాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. అలాగే పరిశ్రమంలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులకు వారి పనితీరు పట్ల తగిన శిక్షణ వంటి వంటివి అందిస్తే ప్రమాదాలు తగ్గేందుకు అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ దిశగా సంబంధిత అధికారులు పట్టించుకుని ఫార్మా పరిశ్రమల్లో ఉద్యోగులు కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# ఆరిలోవ హెల్త్ సిటీలో మెడిసి 108 పడకల హాస్పటల్ ప్రారంభం



**విశాఖపట్నం ,ఏప్రిల్ 6 , మేజర్ న్యూస్:** అధునాతన హంగులతో వివిధ టెక్నాలజీలతో విశాఖ ఆరిలోవ హెల్త్ సిటీలో ఆదివారము తన ఎనిమిదో బ్రాంచ్ గా మెడిసి ఆసుపత్రి ప్రారంభం అయింది. ఆదివారం ఆసుపత్రిని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తో పాటుగా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ఆస్పత్రి ప్రారంభించారు ఈ సందర్బంగా ముందుగా ఆసుపత్రి ఆవరణలో ఉన్న గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ద్వారా ఆసుపత్రిని ముఖ్య అతిథులు చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ శిరీష రాణి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో తొలుతగా మహిళలకు అత్యాధునిక విభాగాలు ఏర్పాటు చేశామన్నారు.మహిళలతో పాటు పిల్లల కొరకు ఈ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఐదవ అంతస్తులో ఐవిఎఫ్ విభాగానికి సంబంధించిన టెక్నాలజీ తదితర అంశాలు ఉంటాయన్నారు. ముఖ్యంగా ఆసుపత్రిలో పర్సనలైజ్డ్ కేర్ తదితర టెక్నాలజీస్ ఆస్పత్రిలో ఉన్నాయన్నారు. మెడీసీ హాస్పిటల్స్‌లో, ఒక మహిళ యొక్క ఆరోగ్య ప్రయాణానికి సంపూర్ణమైన వైద్య ప్రమాణాలు లభిస్తాయన్నారు.ప్రసూతి & స్త్రీ జననేంద్రియ విభాగం జీవితంలోని ప్రతి దశలో – కౌమారదశ నుండి మాతృత్వం మరియు అంతకు మించి మహిళలకు సమగ్ర సంరక్షణను అందిస్తుందన్నారు. రుతుక్రమం ఆరోగ్యం, హార్మోన్ల అసమతుల్యత, గర్భం లేదా పునరుత్పత్తి ఆరోగ్య సమస్యల నిర్వహణ ఏదైనా, అనుభవజ్ఞులైన గైనకాలజిస్ట్‌లు మరియు ప్రసూతి వైద్యుల బృందం నిపుణుల మార్గదర్శకత్వం వహిస్తున్నట్టు పేర్కొన్నారు.వైద్య రంగంలో అసాధారణమైన ఫలితాలను అందించడానికి మెడీసీ తగినంత ప్రత్యేకత ఇస్తుందన్నారు.తమ సంస్థ హైదరాబాద్,విజయవాడ విజయనగరం,గాజువాక శ్రీకాకుళం,తెలంగాణ ప్రాంతాలలో ఇప్పటికే విస్తరించి ఉందన్నారు. ఎనిమిదో బ్రాంచ్ గా విశాఖలో ఆరిలోవ హెల్త్ సిటీలో మెడీసీ ప్రారంభించామన్నారు. ప్రత్యేకమైన వైద్య నిపుణులతో, జనరల్ పారియాటిక్స్,జనరల్ పీడియాట్రిక్స్,అనస్థీషియాలజీ పల్మోనాలజీ,కార్డియాలజీ,పీడియాట్రిక్ సర్జరీ,ఎండోక్రినాలజీ,యూరాలజీ,గ్యాస్ట్రోఎంటరాలజీ నియోనాటాలజీ, హెమటో–ఆంకాలజీ,న్యూరాలజీ ఇంటెన్సివ్,కేర్,ఆంకాలజీ, నెఫ్రాలజీ,ఆర్థోపెడిక్స్,రుమటాలజీ తదితర ప్రత్యేకమైన చికిత్సలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, మేడీసీ వైస్ ఛైర్మెన్ అనిల్ కుమార్, విజయవాడ ఇంచార్జ్ డాక్టర్ పద్మజ, ఎండీ బోత్స అనూష, వైద్యులు నవనీత్, వై ఎల్ యన్ రావు, డాక్టర్ పద్మావతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సందర్భంగా పలుప్రాంతాల్లో గుడ్డ సంచులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన జేడీ ఫౌండేషన్



**విశాఖపట్నం, ఏప్రిల్ 06: మేజర్ న్యూస్:**శ్రీ రామనవమి సంధ్బంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీబీఐ మాజీ జేడీ వివి లక్ష్మీనారాయణ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పూర్ణ మార్కెట్, సీతమ్మధార బృందావన్ పార్క్ , ఆక్సిజన్ టవర్స్ తదితర ప్రాంతాల్లో శ్రీ సీతారాముని కళ్యాణం జరిగిన మండపాలలో గుడ్డ సంచులను పంపిణీ చేయడం జరిగింది ఈసందర్భంగా పర్యావరణానికి అనుగుణంగా పండుగలు ఉత్సవాలు నిర్వహించాలని ఫౌండేషన్ సభ్యులు భక్తులను కోరారు ఈకార్యక్రమంలో ఉత్తరాంధ్ర కన్వీనర్ కారుమూడి అను ,పాపోప్పు నాగేశ్వరరావు, జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# ఆయన సీతయ్య-ఎవరి మాట వినరు!

లేదు. ఎమ్మార్వో అజూ రఫీ జాన్ కు బెదిరింపులే రానీ, ఒత్తిళ్లే రానీ.. పరిస్థితులతో రాజీపడరనే సమాచారం. మనసుకు ఏది న్యాయమనిపిస్తే అదే చేసేస్తారట. ఈయన ఇక్కడికొచ్చిన కొత్తలో ప్రజలు కూడా అపోహ పడ్డారు. అందరిలాంటి అధికారే అనుకున్నారు. మెల్ల మెల్లగా అర్థం చేసుకొని,తప్పుడు పనులు అడ్డుకున్నందుకు మంచి తహసీల్దార్ అని కితాబు ఇస్తున్న వారూ ఉన్నారు. తమ పనులు కాలేదని విమర్శిస్తున్నవారూ ఉన్నారు. ఆయన శైలి ఇప్పటికీ పూర్తిస్థాయిలో అర్థం కానిది ఒక్క రాజకీయ నాయకులకే ! శనివారం మండల సర్వసభ్య సమావేశంలో జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను రెవెన్యూపై చర్చ సందర్భంగా తహసీల్దార్ ను ఉద్దేశించి చేసిన తీవ్ర వ్యాఖ్యలు ఇప్పుడు ఇరు పక్షాల్లో చర్చనీయాంశంగా మారాయి. భిన్నాభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. మొత్తమ్మీద, తాను అధికార పక్షం, విపక్షం ఏ పక్షమూ కాదని, ప్రజాపక్షమే తన అభిమతమని చేతల్లో నిరూపిస్తున్న తహసీల్దార్ అజూ రఫీ జాన్ ను అభినందించకుండా ఉండగలమా! అనే చర్చ జరుగుతోంది. ఇదిలా ఉండగా నిత్యం రెవిన్యూ సమస్యలతో సతమత మవుతున్న ఇటు రైతులు మనో గతాన్ని, అటు అధికార, ప్రతిపక్ష పార్టీల మనోగతాన్ని అర్థం చేసుకొని ఎమ్మార్వో అజూ రఫీ జాన్ ఎటు వైపు అడుగులు వేస్తారో ! ఇకనైనా ఆయన ఆలోచన మారుతోందా ! ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ఎంతవరకు సత్ఫాలితాలను ఇస్తాయి. ఆయన ఆలోచనలు ఏ మేరకు కార్యరూపం దాలుస్తాయో వేచి చూడాలి మరి.

# ఇందిరమ్మ కాలనీ లో నెలకొన్న భూకబ్జాలపై సమగ్ర దర్యాప్తు చేయాలి




**బొబ్బిలి, ఏప్రిల్ 06: మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పట్టణాలలోరెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇల్లు స్థలం కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్నటువంటి భూ కబ్జాల పై రెవెన్యూ యంత్రాంగం సమగ్ర దర్యాప్తు నిర్వహించి నకిలీ పట్టాలు తయారు చేస్తున్న వ్యక్తులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మార్వో కి పలుమార్లు ఫిర్యాదు చేసిన ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం లో ఎమ్మార్వో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో పత్రికా ముఖంగా ప్రజానీకానికి తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రెవెన్యూ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ ఇళ్లపట్టాలు తయారు చేసుకుని దర్జాగా అమ్ముకున్న రెవెన్యూ అధికారులు మౌనం వహించడం సిగ్గుచేటు అన్నారు. పక్కా ఆధారాలతో సీపీఐ పార్టీ నాయకత్వం ఎమ్మార్వో కి ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఆ నకిలీ పట్టాలపై దర్యాప్తు జరగలేదని దీనినే ఆసరాగా తీసుకుని కొంతమంది వ్యక్తులు దొంగ ఇల్లు పట్టాలను సృష్టించి ఇందిరమ్మ కాలనీలో ఉన్న ఖాళీ స్థలాలను ఆక్రమన లు చేసి అమ్ముకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, టసిపిఐ పట్టణ నాయకులు వై బాబ్జి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న పాల్గున్నారు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు ........

నర్సీపట్నం ఏప్రిల్ 6 మేజర్ న్యూస్:

శ్రీరామనవమి సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తన సతీమణి పద్మావతి తో కలిసి లచ్చుపాత్రుడు ఇంటి వద్ద ఉన్న వెలమ వీధి రామాలయంలో శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, మంగళసూత్రాలు, వివాహ సామాగ్రి అందజేశారుఅనంతరం అయ్యన్నపాత్రుడు దంపతులు అయ్యరక వీధి, వెంకనాయుడుపేట, కొత్త వీధి, జోగనాథపాలెం, గచ్చపు వీధిలోని రామాలయాలను సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ శ్రీరామనవమి హిందువులందరికీ ఒక పవిత్రమైన మరియు గొప్ప పర్వదినం. ఉగాది, శ్రీరామనవమి, సంక్రాంతి వంటి పండుగలు తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడతాయి. ఈ పండుగలను ప్రతి గ్రామంలో పార్టీలకు అతీతంగా అందరూ సమూహంగా



జరుపుకోవాలి అని అన్నారు. ప్రతి రామాలయంలో కల్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాలు కూడా భక్తుల కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# చేతులు మారుతున్న భూమి రికార్డులుపై విచారణ జరపాలి?

**కొనుగోలుదారులకు భూమి ఎలా దకలబడినది నిగ్గు తేల్చాలి ?**

**దాడి చేసిన వ్యక్తులను అరెస్టుచేసి**

**గిరిజనులకు ప్రాణరక్షణ కల్పించాలి?**

**ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య అనకాపల్లి జిల్లా సమితి డిమాండ్!!**



నర్సీపట్నం ఏప్రిల్ 6 మేజర్ న్యూస్:

నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ రోలుగుంట మండలం చటర్జీ పురం గ్రామంలో సర్వే నెంబర్ 139 సాగు వ్యవసాయ భూమిలో కొంతమంది వ్యక్తులు గిరిజన రైతులుపై దాడి చేసి అరటి వ్యవసాయం తదితర పంటలను ధ్వంసం చేసినట్లుగా సోషల్ మీడియా పత్రిక ద్వారా తెలుసుకొని ఈరోజు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా దొరబాబు, జిల్లా నాయకులు ములపర్తి పాదాలు, సరివెల్లి చిరంజీవి సంఘటన జరిగిన వ్యవసాయ ప్రాంతాన్ని పరిశీలించి గిరిజన రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా దొరబాబు, మాట్లాడుతూ ఎస్టి గదభ కులానికి చెందిన నాలుగు కుటుంబాలు పూర్వకాలం నుండి సాగు చేసుకుంటూ సాగు హక్కు పొంది ఉన్నారుసాగులో ఉన్న గిరిజనుల వ్యవసాయ భూమిని మల్లిడి రామిరెడ్డి మరియు వారా నూకరాజు ... ఇలా ఎంతమంది చేతులు మారుస్తూ వ్యాపారం చేస్తూ ఉంటారుగిరిజన సాగు చేసుకుంటున్నా వ్యవసాయాన్ని ధ్వంసం చేసి గిరిజనులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి పంటకు నష్టపరిహారం ఇవ్వాలిరెవెన్యూ డివిజన్ అధికారి మరియు తహసిల్దార్ తక్షణమే పూర్వపరాలు రికార్డులపై పూర్తిగా పరిశీలన చేసి తక్షణమే సాగులో ఉన్న గిరిజనులకు న్యాయం చేసి పూర్తి సమాచారం ఇచ్చేంతవరకు గిరిజనులపై దాడి చేసిన ఇతర గిరిజన సంఘాలు పిలుపుమేరకు గిరిజనులకు అన్యాయం జరగకుండా మద్దతుగా నిలుస్తామని అన్నారు

# జాలంపల్లి లో సీతారామ కళ్యాణం మహోత్సవం

మేజర్ న్యూస్ వి మాడుగుల సీతారామ కళ్యాణ మహోత్సవం జాలంపల్లి లో అతి వైభవంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీతమ్మ తల్లిదండ్రులుగా కోన అప్పారావు లోవ తల్లి రాముడు వారికి తల్లిదండ్రులుగా గనుతూర శ్రీహరి పడాల్ ధారా మల్లేశ్వరి సీత శ్రీరామ పెళ్లి అతి వైభవంగా నిర్వహించారు అదేవిధంగా ఉదయం నుండి శ్రీరాముడికి సీతాదేవికి నైవేద్యాల తో తప్పుడుగు ల తో పలాభిషేకల తో సీతా శ్రీరాములు వారి వివాహ మహోత్సవం అతి వైభవంగా నిర్వహించారు మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు సాయంత్రం సీత శ్రీరాములు పల్లకిలో ఊరేగింపు కార్యక్రమంలో తప్పుడు గుళ్ళు చిటికెల భజనను కోలాటాల తో వీధి వీధిలా శ్రీరామ సీతాదేవి మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు




## జలుమూరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా మొదలైన శ్రీసీతారామ కళ్యాణ తీర్థాలు

కొయ్యూరు ఏప్రిల్ 6మేజర్ న్యూస్: కాకరపాడు గ్రామంలో 86 వ వసంతాలు గా నిర్వహిస్తున్న శ్రీరాముని కల్యాణ మహోత్సవం అత్యంత జలుమూరి కుటుంబం సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధ ప్రసాదలను స్వీకరించారు. అనంతరం భారీగా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈపూజ కార్యక్రమంలో వరుపుల వెంకటేష్ దంపతులు, చిటికెల విజయ దంపతులుచే శ్రీ రాముని కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించ జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలో పలు గ్రామాల నుంచి భక్తుల హాజరై స్వామి వారి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జలుమూరు అప్పారావు కుమారులు కుమార్తెలు నాగేశ్వరరావు, చంద్ర శేఖర్ ,గణబాబు,వెంకట గిరిబాబు,గోవిందరావు, పద్మావతి,రవణమ్మ, మంగమ్మ మనవలు మనవరాళు ఌ మిగతా కుటుంబ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ తీర్ధాలు వారం రోజులపాటు జరగనున్నాయని వారు తెలిపారు. ఈ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని వారు కోరారు.ఖ






## పాల్తేరు లో ఘనంగా శ్రీ రామనవమి ఉత్సవాలు.



పాయకరావుపేట ఏప్రిల్ 6 మేజర్ న్యూస్.

శ్రీ రామనవమి ఉత్సవాలు పాల్తేరు గ్రామంలో ఆలయ ధర్మకర్త ప్రముఖ హైకోర్టు న్యాయవాది దేవవరపు లోవరాజు కుమారుడు దేవవరపు రాంబాబు మాధవి దంపతుల సహకారంతో కుటుంబ సభ్యులు గ్రామపెద్దలు పర్యవేక్షణలో వేద పండితులు సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కుమ్మరిలోవ సచ్చిదానంద తపోవనం ఆశ్రమ నిర్వాహకులు సచ్చిదానంద సరస్వతి స్వామీజీ వారు సీతారాముల కళ్యాణ ఉత్సవాలకు విశిష్ట అతిథిగా హాజరయ్యారు. పురోహితులు సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వేల సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.

## శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్న టిడిపి నాయకులు.



పాయకరావుపేట ఏప్రిల్ 6 మేజర్ న్యూస్.

శ్రీ రామనవమి సందర్భంగా పాయకరావుపేట పేరంటాలమ్మ గుడి వద్ద ఉన్న రామాలయంలో శ్రీ సీతా రాములవారిని టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,జూరెడ్డి ప్రసాద్,చింతకాయల రాంబాబు,మలిపెద్ది వెంకటరమణ,వేములపూడి అప్పారావు తదితరులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

## రామాలయం వద్ద బూరెలు వండిన స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి

నర్సీపట్నం ఏప్రిల్ 6 మేజర్ న్యూస్:



నర్సీపట్నం పట్టణంలోని 26వ వార్డు గచ్చపు వీధి రామాలయం వద్ద శనివారం జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి శ్రీమతి చింతకాయల పద్మావతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తాను స్వయంగా వంటలలో పాల్గొని భక్తులకు పంపిణీ చేయనున్న బూరెలు తయారు చేయడంలో ఆమె చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న మహిళలు, స్వయంసేవకులు ఆమె సేవా మనోభావాన్ని అభినందించారు.

## గాయపడిన యువతికి మెరుగైన వైద్యం: ఎమ్మెల్యే కిమిడి



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 6 , మేజర్ న్యూస్ :** యువకుడి చేతిలో తీవ్రంగా గాయపడి విజయనగరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గరివిడి మండలం శివరాం గ్రామానికి చెందిన యువతి అఖిలను చీపురుపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు పరామర్శించారు. మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అఖిల కోలుకుంటోందని కిమిడి కళా వెంకట్రావు తెలిపారు.ఘటన జరిగిన వెంటనే పోలీసులు స్పందించారన్నారు. ప్రశాంతంగా ఉండే చీపురుపల్లి నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు.

## కుమిలి ద్వాదశ దేవాలయంలో వైభవంగా సీతారామ కళ్యాణం



**పూసపాటిరేగ, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** మండలంలోని కుమిలి ద్వాదశ దేవాలయంలో వేంచేసి ఉన్న సీతారామ ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.సీతారామ కళ్యాణాన్ని శాస్త్రృత్వంగా,వేద మంత్రాల నడుమ ప్రధాన అర్చకులు కొమ్మాపల్లి సాయి కృపాకర్,ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో హేయ్ దుబాయ్ రెండు నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పలువురు భక్తులు హాజరయ్యారు. గణపతి పూజతో ప్రారంభమైన కార్యక్రమం ముత్యాల తలంబ్రాలు,వివాహ ఘట్టాలను మూడు గంటల పాటు నిర్వహించగా కనులారా భక్తులు తిలకించారు. అదేవిధంగా గోవిందపురం జానకి రామాలయంలో కూడా సీతారామ కళ్యాణాన్ని నిర్వహించి, విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. పూసపాటిరేగలో ఉన్న రామాలయంలో సీతారామ కళ్యాణాన్ని నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రెల్లివలసలో కూడా సీతారామ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించిన అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలన బీజేపీకే సాధ్యం: మైపాడ



**నెల్లిమర్ల, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** పారదర్శక పాలన బిజపికే సాధ్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మైపాడ ప్రసాద్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నెల్లిమర్లలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైపాడ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అవినీత రహిత పాలన సాగుతుందని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా నరేంద్ర మోది ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. అలాగే మండలంలోని ఒమ్మి గ్రామంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చందక గోవింద పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నడిపేన నారాయణ మూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఆల్తి నల్లి బాబు, కార్యదర్శులు టి వైకుంఠరావు, నాగార్జున, నాయకులు ఎన్ వి కృష్ణారావు, పిన్నింటి వాసు, పి సత్యలింగం, కె ఇ జనార్ధన్ రావు, చందక రమణ, రమేష్ రెడ్డి, కల్యాణం బాలు, చందక లక్ష్మణరావు పాల్గొన్నారు.

## నేడు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రజా వినతుల స్వీకరణ



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న పిజిఆర్ ఎస్ లో పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరిస్తారు. కావునా అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి కార్యాలయం నుండి ఒక ప్రకటనలో తెలిపారు.

## జాతీయస్థాయిలో జన సత్యనారాయణకు ప్రత్యేక పురస్కారం



**పూసపాటిరేగ, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** పూసపాటిరేగ జడ్పీ ఉన్నత పాఠశాలలో చిత్రకళ ఉపాధ్యాయుడు ఇనపకుర్తి చిన సత్యనారాయణకు జాతీయస్థాయిలో ఉత్తమ పురస్కారం వరించింది. విజయవాడకు చెందిన డ్రీమ్స్ యంగ్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్స్ అకాడమీ వారు 12వ వార్షికోత్సవ వేడుకలకు చిత్రకళలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా జన సత్యనారాయణ ను ఆహ్వానించారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా మన ప్రకృతిని మనం కాపాడుకుందాం అనే కార్యక్రమాలపై పలు చిత్రకళ ప్రదర్శనలను నిర్వహించగా చిత్రకళల్లో చిన్న సత్యనారాయణ మాస్టారు 30 ఏళ్ళుగా అందించిన సేవలు గాను జాతీయస్థాయిలో ఉత్తమ చిత్రకళ ఉపాధ్యాయుడిగా పురస్కారాన్ని దక్కించుకున్నారు.ఈ పురస్కారాన్ని విజయవాడ ఆర్ట్స్ అకాడమీ మైదానంలోడైరెక్టర్ స్కూల్ ప్లానింగ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ప్రొ రమేష్, మా జ్యువలరీ డైరెక్టర్ సుధీర్, కళారత్న జయన్న చేతుల మీదుగా పురస్కారాన్ని జన సత్యనారాయణ అందుకొన్నారు. చిత్రకళ ఉపాధ్యాయుడు జనసత్యనారాయణకు జాతీయస్థాయిలో ఉత్తమ పురస్కారాన్ని వరించడం పట్ల జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలివాడ శంకర్రావు, ఉపాధ్యాయ సిబ్బంది హర్షాతిరేఖాలను వ్యక్తం చేశారు.




# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం







**నెల్లిమర్ల, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ పరిధిలోని కల్యాణ మండపంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేలాదిమంది భక్తులు జేజేలు పలుకుతుండగా శ్రీరామచంద్రుడు సీతమ్మవారి మెడలో మాంగల్య ధారణ చేశారు. ముత్యాల తలంబ్రాలు పోశారు. ఈ అపూర్వ దృశ్యాలను చూసి భక్తులు పరవశించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సతీసమేతంగా అధికార లాంఛనాలతో శ్రీ సీతారాములకు పట్టువస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. సంప్రదాయానుసారం ఆలయ అనువంశిక ధర్మకర్త, మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన తనయ, విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు తో కలిసి స్వామివారికి మధుపర్కాలు సమర్పించారు. ఎప్పటిలాగే సింహాచలం వరాహ లక్ష్మీ నృసింహస్వామి క్షేత్రం నుంచి పట్టువస్త్రాలను, మంత్రి శ్రీనివాస్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు దంపతుల చేతుల మీదుగా, సింహాచలం ఈవో సుబ్బారావు అందజేశారు. మంత్రి కొండపల్లి, ఎంపీ కలిశెట్టి దంపతులు కళ్యాణ మండపంలో కూర్చొని పరిణయ వేడుకను కనులారా తిలకించారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో వివాహ వేడుక కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా వేకువజామున 4 గంటల నుంచి స్వామి వారి దర్శనాలకు భక్తులను అనుమంచారు. దీని కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు తదితర వీఐపీల కోసం ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. సాధారణ భక్తులను శీఘ్ర, ఉచిత దర్శనాలకు అనుమతించారు. ఉత్తర రాజగోపురం నుంచి ఉచిత, తూర్పు రాజగోపురం నుంచి శీఘ్ర దర్శనాలకు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో భక్తులకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, మజ్జిగ అందుబాటులో ఉంచారు.రాములోరి కల్యాణోత్సవానికి భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ నేపథ్యంలో దేవాదాయశాఖ భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తీర్థ ప్రసాదాలు, తలంబ్రాలతో పాటు తాగునీరు, భోజన వసతి కల్పించారు. భక్తులు పెద్దఎత్తున సీతారాముల కల్యాణోత్సవానికి తరలి రావటంతో ఎలాంటి సంఘటనలు జరగకుండా భోగాపురం రూరల్ సిఐ రామకృష్ణ, నెల్లిమర్ల ఎస్ఐ బి గణేష్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. అంతకుముందు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ డివిజి శంకరరావు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, ఆయన సతీమణి, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మి, ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దేవాదాయ శాఖ డీసీ సుజాత, ఏసి శిరీష, ఆర్డీవో డి.కీర్తి, రామతీర్థం ఆలయ ఈవో వై.శ్రీనివాస్, తహసీల్దార్ సుదర్శన్, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఆలయ ప్రధానార్చకులు సాయి రామచార్యులు, కిరణకుమార్ ఆధ్వర్యంలో వివాహ ఉత్సవాన్ని హయగ్రీవాచార్యులు తదితర వేద పండితులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.




# శ్రీకాకుళం నగరానికి హైటెక్ మోడల్ మార్కెట్

## ఏప్రిల్ 15న పునర్నిర్మాణానికి శ్రీకారం-కేంద్ర రాష్ట్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:

నగర అభివృద్ధిలో భాగంగా పొట్టి శ్రీరాములు మార్కెట్ పునర్నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, మున్సిపల్ కమిషనర్ తదితర అధికారులు మార్కెట్ ప్రాంగణాన్ని సందర్శించారు. అమ్మకందారులు, వినియోగదారుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ లోనే ఉన్న శ్రీరాముని ఆలయంలో వారు పూజలు నిర్వహించారు. మార్కెట్ ను సందర్శించడానికి వచ్చిన మంత్రులకు, ఎమ్మెల్యేకు వ్యాపారులంతా పూలమాలలు వేసి సత్కరించారు ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ, గత పాలకులు ఎలాంటి సలహాలు, ప్రణాళికలు లేకుండా నిర్మించిన పనికిరాని దుకాణాలు ఎన్నో ఏళ్లుగా ఖాళీగా ఉండిపోయాయని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పుడు సమగ్ర ప్రణాళికతో అందరికీ ఉపయోగపడే విధంగా "యు" ఆకారంలో నూతన మోడల్ మార్కెట్‌ను నిర్మించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఏప్రిల్ 15 నుంచి మార్కెట్‌ను ఖాళీ చేసి, పునర్నిర్మాణ పనులు



ప్రారంభిస్తామని తెలిపారు. విశాల పార్కింగ్, ఆధునిక గోదాములు, మార్కెట్‌కు అవసరమైన అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు చెప్పారు. ఎంపీ రామ్మోహన్ నాయుడు కూడా శ్రీకాకుళం అభివృద్ధిపై తన కట్టుబాటును మరోసారి స్పష్టం చేశారు. నది పరివాహక ప్రాంతంగా ఉన్న ఈ నగరంలో పార్కులు, పరిశ్రమలు, రివర్ వ్యూ, పిపిపి మోడల్లో కొత్త బస్టాండ్, నూతన మున్సిపల్ కార్యాలయం వంటి పలు ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

త్వరలోనే ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభిస్తామని వివరించారు. కేంద్రం నుంచి మరిన్ని నిధులు రప్పించి జిల్లాకు కొత్త రూపమివ్వడమే లక్ష్యమన్నారు. ఈ పర్యటనలో కమిషనర్ ప్రసాదరావు, మున్సిపల్ హెల్త్, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు

# సాహిత్యాన్ని సజీవంగా ఉంచాలి

## ఉత్కలాంధ్ర కవి సమ్మేళనంలో వక్తలు.

పలాస,ఏప్రిల్ 06,మేజర్ న్యూస్.

సాహిత్యాన్ని సజీవంగా ఉంచాలని పలువురు వక్తలు పేర్కొన్నారు.స్థానిక జన జాగృతి సాహితీ సాంస్కృతిక సమాఖ్య సౌజన్యంతో పలాస లైన్స్ క్లబ్ ఆవరణలో ఆదివారం ఉత్కలాంధ్ర కవి సమ్మేళనం జన జాగృతి అధ్యక్షులు డాక్టర్ కుమార్ నాయక్ అధ్యక్షతన జరిగింది.వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి మాట్లాడుతూ సాహిత్యాన్ని సజీవంగా ఉంచాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలుగు రచయితల వేదిక అధ్యక్షులు ఉత్తరవల్లి నాగేశ్వరరావు,లైన్స్ క్లబ్ రీజన్ వన్ చైర్ పర్సన్ ఉన్న వెంకట రంగనాథం,ప్రముఖ కవి వంకల రాజారావు,లయన్ సిందిరి మధుసూదనరావు,లయన్ కోదండరామయ్య లకు జన జాగృతి ఘనంగా సత్కరించింది.కుమారి భాష్యం లక్ష్య శాస్త్రీయ నృత్యాన్ని, బాలక లోకనాథం హాస్యవల్లరి,మంగలి దండాసి ఏకపాత్రాభినయం ఆహుతులను అలరించాయి.ప్రముఖ కవి బమ్మిడి



సుబ్బారావు నిర్వహణ సారధ్యంలో సమకాలిన సామాజిక అంశంపై స్వీయ కవితా పటనము 34 మంది కవులు తో నిర్వహించారు.జన జాగృతి అధ్యక్షులు డాక్టర్ కుమార్ నాయక్,వ్యవస్థాపక అధ్యక్షులు తెప్పల కృష్ణమూర్తి,లైన్ క్లబ్ అధ్యక్ష, కోశాధికారులు హెచ్.వై.దొర,ఎన్.అప్పారావు,జన జాగృతి కార్యదర్శులు బి.బాలరాజు,ఉమామహేశ్వరి,భాష్యం రవికుమార్,జయంతి,గజలక్ష్మి,చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ సదస్సును జయప్రదం చేయాలి



ఆపరేషన్ కగార్ సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర.వెంకటరమణ కోరారు.ఈ నెల 10 వ తేదిన సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కాశీబుగ్గ గణపతి రెసిడెన్సీ లో జరగబోతోందని దీనిని జయప్రదం చేయాలని కోరుతూ కాశీబుగ్గ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆదివారం కరపత్రం విడుదల చేసారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం కోర్పోరేట్లకు

## సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర.వెంకటరమణ

వత్తాసు పలుకుతూ అడవుల్లో ఉండే ఖనిజ సంపదను కోర్పోరేట్లకు కట్టబెట్టే చర్యలో భాగంగా నక్సలైట్ల పేరుతో మన దేశ మూల వాసులైన ఆదివాసులను అతి కిరాతకంగా చంపే చర్యలు వెనుకకు తీసుకోవాలని, ఇప్పటికే శాంతి చర్యలకు ముందుకు వస్తున్నా కూడా వాటిని లెక్కచేయకుండా ముందుకు వెలుతున్న మోడీ సర్కార్ చర్యలు దేశ పౌరుల హక్కులకు భంగం కలిగిస్తుందని అన్నారు.10 వ తేదిన జరగబోయే సదస్సుకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు వచ్చి సదస్సును జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చాపర వేణుగోపాల్,మద్దిల రామారావు,వంకల మాదవరావు,పత్రి దానేసు,కొర్రాయి నీలకంఠం,పుచ్చు దుర్యోధన,మద్దిల ధర్మారావు,పోతనపల్లి వైకుంఠం,కొర్రాయి జోగారావు మాష్టారు,సూరి,పాపారావు,దాలయ్య, గణపతి,సార జగన్ తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్యకు, కూటమి ప్రభుత్వం పరిష్కారం

### హర్షం ప్రకటించిన ప్రజా సంఘాలు



కొత్తూరు ఏప్రిల్ 06(మేజర్ న్యూస్) కొత్తూరు మండలం పరిదిలో స్థానిక యస్ సి హాస్టల్ వద్ద అలికాం -బత్తిలి ఆర్ అండ్ బి రహదారి కి మురుగు నీరు సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేయడం పట్ల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు తో సహా పలువురు ప్రజాసంఘాల నేతలు హర్షం ప్రకటించారు. ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పై మురుగు కాలువ నిర్మాణానికి గత రెండేళ్లు నుండి వ్యవసాయ కార్మిక సంఘం, పలు ప్రజా సంఘాలు దశల వారిగా ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని,అక్రమ కేసులు సైతం ఎదుర్కొని, పోరాటాలు ఫలితం గా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసిందని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మూసివేసిన కల్వర్ట్ తెరిపించి శాశ్వతం గా పరిష్కారం కు చర్యలు తీసుకోవాలని కోరారు.పోరాట కాలంలో స్పందించి సహకారం అందించిన వారికి ధన్యవాదాలు తెలియ జేస్తూ, పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.

## పట్టణ ప్రాంతాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది: ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ %శీ%6, మేజర్ న్యూస్:

నియోజకవర్గం నగర పరిధి బలగ వరం కాలనీ ప్రాంతంలో డ్రైనేజీలు, సిసి రోడ్లు ,శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పరిశీలించారు. అనంతరం కొలనీ వాసులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ సీసీ డ్రైన్లు సిసి రోడ్లు నిర్మాణము లు పూర్తిస్థాయిలో జరిగే విధంగా, అభివృద్ధి కార్యక్రమాలు పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పట్టణ ప్రాంతాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ వార్డు సచివాలయ సిబ్బంది స్థానిక నాయకులు , కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

ఆమదాలవలస, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్

ఆమదాలవలస పట్టణంలో గేటు ప్రాంతంలోమెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ప్రారంభించారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని పాలకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట రమణ అన్నారు. గత 12 సంవత్సరాల నుండి ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. అనంతరం ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. వేసవికాలంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలను అమలు చేయాలని తెలియజేశారు. ప్రజాసేవయే పరమార్థంగా భావించి ప్రతి ఒక్కరు సమాజ సేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మెండ శ్రీనివాసరావు, శంకర్ ప్రసాద్, పాస్టర్ ఈసాయి, విజయ్, సౌమ్య, మాధవి, నీలిమ, భాగ్యలక్ష్మి, మాధవ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



**బాడంగి,ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** మండలంలోని 25 గ్రామపంచాయతీ లోని ఆదివారం శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఎరుకల పాకలు బాడంగి, వాడాడ, ముగడ, కోడూరు, పాల్తేరు ఆకుల కట్ట, పిన్నవలస, డొంకిని వలస, తెంటు వలస, తదితర గ్రామాల్లో ఆయా గ్రామ ప్రజా ప్రతినిధులు పెద్దలు సమక్షంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాముడు సీత లక్ష్మణుడు ఆంజనేయ స్వామి విగ్రహాలను కోలాటం, తప్పడగుళ్ళు, తదితర పలు సాంఘిక సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఎరుకల పాకల గ్రామంలో టిడిపి పార్టీ ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయనవలస ఎంపిటిసి పాలవలస గౌరు సర్పంచ్ పాలవలస పార్వతి ఆధ్వర్యంలో శ్రీరాములు విగ్రహములు పల్లకిలోఊరేగింపు పాలాభిషేకం కళ్యాణం ను ఘనంగా నిర్వహించారు సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించి సీతారాముల కళ్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలను భక్తులందరికీ పంచి పెట్టారు

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**పార్వతీపురం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు.సందర్భంగా బిజెపి నియోజకవర్గ కన్వీనర్ సొండి సంజీవ్ మాస్టర్ బూత్ నెంబర్ 51 ప్రెసిడెంటు గా తన గృహం పైన బిజెపి పతాకాన్ని ఎగురవేశారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భముగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గు బాటి పురందేశ్వరి కి, రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీయుతులు ఎన్.మధుకర్ జీ కి, వివిధ స్థాయిల్లోవివిధ బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రముఖ నాయకులకు, ప్రతీ బిజెపి కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు,పజలకుఅందరికి బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శ్రీరామ నవమి శుభాకాంక్షలు, ధన్యవాదములు తెలియజేసారు.

## 10న కురుపాంలో జాబ్ మేళా

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 6 మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. ఉపాధికల్పనలో భాగంగా పదో తరగతి, ఇంటర్, ఐటిఐ, ఏదైనా డిగ్రీ కలిగి 18 ఏళ్లు నిండి 28 ఏళ్లలోపు వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉద్యోగమేళాలో పాల్గొనవచ్చని అన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ యువత ఏప్రిల్ 10వ తేదీ గురువారం ఉదయం 9.00 గం.లకు కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు హాజరుకావాలని పిలుపు నిచ్చారు. ఈ జాబ్ మేళాలో 12 కంపెనీలకు చెందిన అధికార ప్రతినిధులు హాజరై, అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలోకి ఎంపిక చేసుకోవడం జరుగుతుందని అన్నారు. జాబ్ మేళాకు హాజరు కానున్న అభ్యర్థులు తమ వివరాలను https://naipunyam.ap.gov.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబరుతో పాటు బయోడేటా,ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9.00గం.లకు డ్రైవ్ జరుగు ప్రదేశంలో హాజరుకావాలని ఆ ప్రకటనలో వివరించారు. మరిన్ని వివరాలకు 63034 93720, 89788 78557 మొబైల్ నెంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**బొబ్బిలి, ఏప్రిల్ 06: మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బొబ్బిలి ,అగ్రహారం వీధి 19 వార్డ్ లో పార్టీ సినియురు నాయకులు శ్రీ పుల్లెల శ్రీనివాసరావు మరియు శ్రీ గోన ప్రసాద రావు , శ్రీ ప్రాత రాజశేఖర్ మాస్టర్ యువ నాయకుడు సుంకరి అనిల్ పార్టీ జెండా ఆదివారం ఆవిష్కరణ చేసేరు. ఈ సందర్భంగా శ్రీనివా సరావు స్వగృహంలో కార్యకర్తలు తో మాట్లాడుతూ ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జి చెపుతున్న వికసిత భారత్ గా ను నేటి యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న పలు రంగాల్లో అందిపుచ్చుకునే విధానంగా కార్యకర్తలు విస్తుతరంగా ప్రచారం చేయాలని కోరారు .పార్టీ ఇటీవల ప్రవేశపెట్టిన వక్స్ ఆస్తులు పరిరక్షణ కోసం తీసుకు వచ్చిన బిల్లు పై ప్రతిపక్షాలు తీరును తీవ్రంగా తిప్పి కొట్టాలని అన్నారు..పార్టీ మన జిల్లాలో కూడా బలపేడేలా మనం కలసి పని చేయాలని అన్నారు.

## నాగూరులో అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**గరుగుబిల్లి, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నాగూరు గ్రామ ములో శ్రీరామ నవమి సందర్భముగా ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భముగా శ్రీసీతారాముల కళ్యాణమును ఘనంగా నిర్వహిం చారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద మును పంపిణీ చేశారు. అదేవిధంగా రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమము జరిగింది. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించారు.

# ఎమ్మెల్యే నాగబాబుతో గౌరీ నాయుడు భేటీ



**లక్కవరపుకోట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి ఎమ్మెల్సీగా ఎన్నికైన జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబుని యువ సాహితీవేత్త, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ ఉపాధ్యక్షుడు, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిగ్రీ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ లీడర్ డాక్టర్ కిలారి గౌరీ నాయుడు కాకినాడ జిల్లా పిఠాపురం గోకులం గ్రాండ్ హొటల్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగబాబుతో గౌరీ నాయుడు పలు అంశాలు చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిగ్రీ కళాశాలలో విద్యను బోధిస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అధ్యాపకులకు గంటలు చొప్పున కాకుండా కన్సాలిడేటెడ్ జీతం ఇచ్చేలాగ, రెగ్యులర్అధ్యాపకుల బదిలీలు జరిగినప్పుడు కాళీ పోస్టుల్లో అతిథి అధ్యాపకులను నియమించాలని గౌరీ నాయుడు కోరారు. అలాగే కవులు, రచయితలు నివసించిన ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం పై గౌరీ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. పిఠాపురం కేంద్రంగా నెలకొల్పిన సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కార్యక్రమాల గురించి నాగబాబు గౌరీ నాయుడునీ అడిగి తెలుసుకున్నారు. సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్ గా విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే అనేక కార్యక్రమాలు కళాశాలలో, పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్లు గౌరీనాయుడు తెలియజేశారు. త్వరలో పిఠాపురం సోమసుందర్ లిటరరీ ట్రస్ట్ కార్యాలయాన్ని సందర్శిస్తానని నాగబాబు చెప్పినట్లు గౌరీ నాయుడు పేర్కొన్నారు. పిఠాపురంలో జన్మించి జాతీయస్థాయిలో సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన సోమ సుందర్ ఇంటిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని నాగబాబు తెలిపారు. పిఠాపురం సాహితీవేత్త, అభ్యుదయ కవి డాక్టర్ ఆవంత్స సోమ సుందర్ స్మారక కేంద్రం ఏర్పాటు చేయటానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని, అలాగే పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని నాగబాబు ప్రకటించడం పట్ల సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు నాగబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పొలిటికల్ సెక్రటరీ, జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ పట్టణ మౌలిక సదుపాయాల సంస్థ (టిట్కో) చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, భీమిలి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పంచకర్ల సందీప్, చోడవర జనసేన ఇంచార్జ్ పి వి ఎస్ ఎన్ రాజు, పిఠాపురం టౌన్ జనసేన నాయకులు చెల్లుబోయిన సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 6 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలం, గుణద గ్రామంలో గల శ్రీ లలితా విద్యాగణేశ పీఠంలో ఆదివారం నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా పీఠం కమిటీ వారు పూర్ణకలశంతో ఎమ్మెల్యే కి ఆహ్వానం పలికారు. అనంతరం పీఠాధిపతులు నిర్వహించిన సీతారాముని కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీరాముని ఆశీస్సులు అందరిపై ఉండాలని, అన్ని పనుల్లో మార్గదర్శకంగా నిలవాలని, నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే జగదీశ్వరి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ కద్రక మల్లేశ్వరరావు, తెదేపా నాయకులు కోలా రంజిత్ కుమార్, అడ్డాకుల నరేష్, శేఖర్, నాగభూషణ్, శంకర్రావు, గ్రామ పెద్దలు మరియు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### హత్యాయత్నం కేసులో నిందితుడిని

# కొద్ది గంటల్లోనే అరెస్టు చేశాం

### జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం క్రైమ్, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** గరివిడి మండలం శివరాం గ్రామంలో యువతిపై ఏప్రిల్ 5న దాడికి చేసి, హత్యాయత్నంకు పాల్పడిన అదే గ్రామానికి చెందిన నిందితుడు బురిలి ఆదినాయణ (21 సం.లు)ను కొద్ది గంటల వ్యవధిలోనే అరెస్టు చేసామని ఏప్రిల్ 6న జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ మాట్లాడుతూ - గరివిడి మండలం శివరాం గ్రామంలో 18 సం.ల యువతి కోండ్రు అఖిల (18 సం.లు) తన ఇంటిలో ఏప్రిల్ 5న ఇంటి పనులు చేసుకొంటుండగా, ఆమెపై గుర్తుతెలియని వ్యక్తి కత్తితో దాడి చేసి, హత్యాయత్నంకు పాల్పడ్డారన్నారు. గాయపడిన యువతి కేకలు విని, చుట్టు ప్రక్కలవాళ్ళు పారిపోతున్న వ్యక్తిని పట్టుకోవడానికి ప్రయత్నించగా, నిందితుడి తప్పించుకొని పారిపోయాడన్నారు. ఈ సంఘటన జరిగిన వెంటనే గరివిడి ఎస్ఐ, చీపురుపల్లి ఇన్చార్జ్ సిఐ, చీపురుపల్లి డిఎస్పీ మరియు తాను సంఘటనా స్థలంకు చేరుకొని, విచారణ చేపట్టామన్నారు. గాయపడిన అఖిలను చికిత్స నిమిత్తం చీపురుపల్లి ఆసుపత్రికి, అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం విజయనగరం పట్టణంలోని తిరుమల మెడికవర్ ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ కేసును చేధించేందుకు ప్రత్యేకంగా ఐదు బృందాలను ఏర్పాటు చేసి, నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. నిందితుడు పరారీ కాకుండా వాహన తనిఖీలు చేపట్టడం, ఇతర పోలీసు స్టేషన్లను అప్రమత్తం చేసామన్నారు. అదే విధంగా నేర స్థలంను క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సందర్శించి, నేర స్థలం క్షుణ్ణంగా పరిశీలించి, కొన్ని సాంకేతిక ఆధారాలను సేకరించామన్నారు. బాధితురాలు చెప్పిన ఆధారాలతో బురిలి ఆదినారాయణ (21 సం.లు)ను కొద్ది గంటల్లోనే అదుపులోకి తీసుకొని, విచారణ చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. విచారణలో.. అదే గ్రామానికి చెందిన బురిలి ఆదినారాయణ (21సం.లు) బాధితురాలు కోండ్రు అఖిల (18సం.లు) సోదరులకు స్నేహితుడని, తరుచూ వారింటికి వస్తుండేవారని, అఖిలను చెల్లిగా పిలిచేవాడన్నారు. ఇటీవల కాలంలో అఖిల తరుచూ ఎవరితోనో ఫోనులో మాట్లాడు తుండడంతో ఆమెపై అనుమానం పెంచుకొన్నారన్నారు. అదే విధంగా నిందితుడు బురిలి ఆదినారాయణ విజయవాడలో ఉంటున్న ఒకామెకు అసభ్యకరమైన సందేశాలను ఇన్స్టాగ్రాంలో పంపినట్లుగా బాధితురాలికి తెలిసిందని, ఆమె గ్రామంలో ఆదినారాయణ ప్రవర్తన గురించి చెడుగా ప్రచారం చేస్తున్నట్లుగా భావించి, ఆమెతో ఘర్షణ పడ్డారని, తనపై చెడు ప్రచారాన్ని ఆపకపోతే అఖిలను చంపేస్తానని గతంలోనే బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. అఖిలను హత్య చేయాలనే దురుద్దేశంతో ఏప్రిల్ 5న వాకింటికీ వెళ్ళి, ఇంటిలో దాక్కుని, ఇంటిలో ఎవ్వరూ లేని సమయంలో ఆమెను చంపేందుకు కత్తితో దాడి చేసినట్లు, ఆమె కేకలు వేయడంతో నిందితుడు అక్కడ నుండి పరారయ్యాడన్నారు. నిందితుడు పరారయ్యే క్రమంలో సంఘటన స్థలం వద్ద నిందితుడికి చెందిన బ్లూటూత్ ఇయర్ బడ్ పడిపోగా, వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారన్నారు. విచారణలో నిందితుడు బురిలి ఆదినారాయణ నేరంను అంగీకరించగా, హత్యాయత్నంకు వినియోగించిన కత్తి, మంకీ క్యాప్, నోయిన్ బ్రాండ్ ఇయర్ బడ్, మొబైల్ ఫోను, బట్టలను స్వాధీనం చేసుకున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. మహిళలపై ఎవరైనా దాడులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, ఈ తరహా కేసులను తీవ్రంగా పరిగణించి, న్యాయస్థానాల్లో త్వరితగతిన శిక్షింపబడే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కేసులను రాష్ట్ర హోంమంత్రి, రాష్ట్ర డిజిపి, అడిషనల్ డిజి, డిఐజి నిరంతరం పర్యవేక్షించారన్నారు. ఈ కేసులో నిందితుడిని నేరంకు పాల్పడిన రెండు గంటల వ్యవధిలోనే అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా దర్యాప్తు పూర్తి చేసి, కేసు త్వరలో ట్రయల్ పూర్తయ్యే విధంగాను, నిందితడు కఠినంగా శిక్షింపబడే విధంగా చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘువులు, చీపురుపల్లి ఇన్చార్జ్ సిఐ హెచ్.ఉపేంద్రరావు, గరివిడి ఎస్ఐ బి.లోకేశ్వరరావు, కానిస్టేబుళ్ళు యు.ఆనందరావు. టీ.హరి లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘువులు, చీపురుపల్లి ఇన్చార్జ్ సిఐ హెచ్.ఉపేంద్రరావు, గరివిడి ఎస్ఐ బి.లోకేశ్వరరావు, ఎస్బీ ఎస్ఐ కే.కే.కే.నాయుడు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామ కళ్యాణం



**బొబ్బిలిరూరల్ ఏప్రిల్ 6 మేజర్ న్యూస్:** శ్రీరామనవమి సందర్భంగా బొబ్బిలి మండలం దిబ్బగుడ్డివలస పంచాయతీ రాజ చెరువువలస గిరిజన గ్రామంలో సమరసతసేవాఫౌండేషన్ ఆధారంగా నిర్మించిన శ్రీరామాలయకేంద్రంగా శ్రీసీతారాముల కళ్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ధర్మప్రచారక్ ధూపంవారు వేద మంత్రాలతో జరిపించారు. మరియు సదరు గ్రామదేవత అయిన జాకరమ్మతల్లి పండగ కూడా నిర్వహించారు. యావన్మంది ధర్మప్రభువైన శ్రీరాముని సేవలో తరించారు. గ్రామపెద్ద వాసిరెడ్డి సత్యనారాయణ, ఆలయ అర్చకులు మొయ్యి వెంకటరమణ ఆలయ అద్యక్షుడు రాయల పాపారావు పాల్గొన్నారు.

## శ్రీ రామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన





**బొబ్బిలి ఏప్రిల్ 6: మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గంలో పలు గ్రామాలలో మరియు పట్టణంలో శ్రీరామనవమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.. ఉదయం నుంచి ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ. ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) ఈ సంబరాలలో పాల్గొన్నారు. బొబ్బిలి పట్టణంలో తారకరామ కాలనీ, దావాలవీది, మార్కెట్ సెంటర్ లలో జరుగుతున్న పూజా కార్యక్రమాలలో పాల్గొని. అనంతరం, శ్రీ హనుమాన్ సేవాసమితి వారి ఆధ్వర్యంలో "ఆరి గంగయ్య కాంప్లెక్స్" వద్ద శ్రీ రామనవమి సందర్భంగా నిర్వహించిన భారీ అన్నసమారాదన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదం వడ్డించారు.

## ఘనంగా సీతారాముల ఊరేగింపు కార్యక్రమం



**పూసపాటిరేగ, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పూసపాటిరేగ హరిజన కాలనీలో సీతారాముల కల్యాణాలు కనుల పండగగా జరిగాయి.ఆలయాన్ని పలు పుష్పాలు,పచ్చని మామిడి తోరణాలతో అలంకరించగా శాస్త్రవేత్తంగా సీతారాముల కల్యాణాలను కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం సీతారామ ప్రతిమలను పల్లకి సేవతో ఊరేగింపును ప్రధాన వీధుల్లో నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, యువకులు, పాల్గొన్నారు.

## శ్రీరాంపురంలో ఘనంగా రామయ్య కళ్యాణం



**లక్కవరపుకోట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ :**మండలం లోని శ్రీరాంపురంలో దేవాదాయ శాఖ స్టీల్ ఎక్స్ లిమిటెడ్ కంపెనీ సంయుక్తంగా శ్రీరాముని కళ్యాణం కనులు పండువుగా జరిపించారు. ఆలయ అర్చకులు సతీష్ స్వామి ఆధ్వర్యంలో వేద పండితులు సీతారాముల కల్యాణాన్ని ఘనంగా జరిపించారు అలాగే శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 1200 మందికి అన్నసమారాధనను నిర్వహించారు. ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ తెన్నేటి సుబ్బారావు సెట్లర్ వడ్లమాని శేషావతారం కార్యదర్శి వేదుల మధురవాణి ట్రస్ట్ వ్యవస్థాపకుడు ప్రముఖ న్యాయవాది వేదుల సోమేశ్వరరావు ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా ట్రస్ట్ నిర్వహిస్తున్న సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను మైపర్పించాయి ఆదివారం రాత్రి విశాఖ నగరానికి చెందిన కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు మంత్రముగ్ధులను చేశాయి.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలి




**బొబ్బిలి, ఏప్రిల్ 06: మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి కోరారు. స్థానిక ఎస్.ఎస్.ఎస్ డిగ్రీ కళాశాల వద్ద ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని పోస్టర్స్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను పేదలకు అందించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. జీవో 117 అమలుతో యుపి పాఠశాలలు మూత పడుతున్నాయని విమర్శించారు. జీవో 117ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు పని చేయాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ప్రసన్నకుమార్, కేశవరావు, కస్తూరి, శ్రీనివాస్, శంకరరావు, రామారావు పాల్గొన్నారు.

## ఘనంగా 45వ బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గరుగుబిల్లి,ఏప్రిల్ 6,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ పార్టీ జెండాను ఆవిష్కరిం చారు.జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.ఈసందర్భంగా జరిగిన సమా వేశంలో మండల బిజెపి అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పలు కార్య క్రమాలను నిర్వహించడం జరుగు తుందన్నారు.ఈకార్యక్రమంలో మండల బిజెపి మాజీ అధ్యక్షులు తుమ్మగుంట శంకర్రావు,బిజెపి సీనియర్ నాయకులు పెదిరెడ్డి గౌరు నాయుడు, కలిశెట్టి నరసింగరావు, బొబ్బిలి సరస్వతమ్మ,రమణ,పెంట సురేష్,రౌతు వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ :** పార్వతీపురం పాతబస్టాండ్లో గల పురాతన శ్రీరాముని ఆలయం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ఆదివారం ఆలయంలో జరిగిన శ్రీరామనవమి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి పట్టువస్త్రాలను తలపై మోసుకుంటూ తీసుకెళ్లి సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ శ్రీరామచంద్రమూర్తి ప్రజలందరికీ మంచి చేయాలని, ముఖ్యంగా నా పార్వతీపురం నియోజకవర్గ ప్రజలందర్నీ కాపాడాలని భగవంతున్ని వేడుకున్నారు. ప్రతీ ఒక్కరూ హిందూధర్మాన్ని కాపాడాలన్నారు. గత ప్రభుత్వం దేవాలయాలను పట్టించుకోకుండా వదిలేసిందన్నారు. ఈ రామాలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవో మండలగణేష్,మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ, నాయకులు గుంట్రెడ్డి రవికుమార్, కోలా మధు, కౌన్సిల్ సభ్యులు కోరాడ నారాయణరావు, రణబేరి చిన్నంనాయుడు, బడే గౌరునాయుడు, మంత్రిన రవికుమార్, డాక్టర్ భానుప్రసాద్, గణేష్, ఆనంత్, రాజశేఖర్, చిన్న, శంకర్రావు, జగదీష్, తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## సాంబన్నవలసలో ఘనంగా స్వామివారి తిరువీధి మహోత్సవం



**గరుగుబిల్లి,ఏప్రిల్ 6,మేజర్ న్యూస్:** మండలంలోని మరుపెంట పంచా యతీ పరిధిలోని సాంబన్న వలస గ్రామంలోని రామమందిరం వద్ద ఆదివారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా నిర్వ హించిన శ్రీస్వామి వారి తిరువీధి మహోత్సవము కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు కమిటీ సభ్యులు ప్రసాదమును పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అక్కేన రామకృష్ణ, అక్కేన నారాయణరావు, వాడ భాస్కరరావు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్త రాదు : కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ :** వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు వినిపించరాదని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారుల ఆదేశించారు. ఈ మేరకు ఆది వారం సంబంధిత అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందుకు గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజినీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. సమస్య ఉన్నచోట తక్షణమే స్పందించి, చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆరోగ్య, గ్రామీణ నీటి సరఫరా శాఖలు నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలను ఎప్పటికప్పుడు చేపట్టాలని అన్నారు. చేపట్టే నీటి నాణ్యత పరీక్షలు పక్కాగా ఉండాలని, రెండు శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వేసవి దృష్ట్యా నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలకు సంబంధించి ఆర్.డబ్ల్యూ.ఎస్ పరిధిలో 14 రకాల టెస్టులను చేపట్టడం జరుగుతుందని,దీనిని ప్రతీ రోజు పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని, అన్ని రకాల టెస్టులను చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల విషయమై క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. వేసవిలో నీరు కలుషితం అయ్యే అవకాశం ఉంటుందని, ప్రతి నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.




# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ స్వామి కళ్యాణం





**గరుగుబిల్లి ,ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** శ్రీరామనవమి సందర్భముగా తోటపల్లి శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ఆదివారం శ్రీసీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్స వమును అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈమేరకు ఉదయం శ్రీరామ సుప్రభాతసేవ,ఆరాధన మంగళశాసనములు ,తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ఉదయం 9గంటలకు శ్రీ కోదండరామ స్వామి ఆలయ ప్రాంగ ణంలో శ్రీఅఖిలాండకోటి బ్రహ్మాండ నాయకులు పురాణ పురుషోత్తము డు, వేదాంత వేద్యుడు,దేవాది దేవుడైన,శ్రీసీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవమును ఆలయ ప్రదాన అర్చకులు వి వి అప్పలా చార్యులు ఆధ్వర్యంలో రుత్వికులు మురపాక రామకృష్ణశర్మ తదితరులు అతి వైభవంగా నిర్వహించడ%శీ% జరి గిందని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ పేర్కొన్నారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీస్వామివారికి, అమ్మ వారికి ,ఉత్సవమూర్తులకు మరియు అర్చకస్వాములకు ,దీక్ష వస్త్రము లు,మరియు పూజా సామాగ్రిని బొబ్బిలికి చెందిన జయంతి మోహన వెంకట శేషాచలపతిరావు,లక్ష్మీ దంప తులు, కిమిడి శ్రీరామూర్తి,భాగ్యలక్ష్మి దంపతులు, కడియం రామకృష్ణ, మాధురి దంపతులు అందజేయడం జరిగిందని ఈ వో సూర్యనారాయణ చెప్పారు.అదే విధంగా కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును మార్కొండ సీతంనాయుడు,రమణమ్మ దంప తుల సహకారముతో అందజేయ డం జరిగిందన్నారు.ఈకార్యక్రమం లో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, పెడారపు పోలిరోజు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు బారిన పడితే జీవితాలు నాశనం




**పాచిపెంట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** మాదక ద్రవ్యాలు బారిన పడితే జీవితాలు నాశనం అవుతాయని స్ఫూర్తి మహిళా మండలి అధ్యక్షురాలు బలగ రాద అన్నారు. మండలంలో పి కోనవలస పంచాయతీ పనసలపాడు గిరిజన గ్రామంలో ఆదివారం సాలూరు పట్టణానికి చెందిన స్ఫూర్తి మహిళా మండలి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నియంత్రణ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ బలగ రాధ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు అలవర్చు కుంటే జీవితాలు నాశనం అవుతాయని అన్నారు, చెడు వ్యసనాలు బారిన పడకుండా సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. అలాగే గిరిజన గ్రామాలలో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతుండడం కనబడుతున్నాయని అన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన, జరిపిన చట్టరీత్యా నేరమని కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏ ఎస్ ఐ ఎన్ గంగులు మాట్లాడుతూ నాటు సార తయారు చేసిన, అమ్మకాలు జరిపిన, అలాగే మడ్డి కళ్ళు కాచిన అమ్మిన శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా ఎవరైనా నాటు సారా మడ్డి కళ్ళు తయారు చేసినట్లయితే అమ్మకాలు జరిపిన పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాములు కల్యాణ మహోత్సవం

**పార్వతీపురం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ :** అంగరంగ వైభవం గా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.శ్రీ సర్వమంగళదేవి పీఠం శ్రీవిద్యా ఉపాసుకులు బ్రహ్మశ్రీ మురపాక కాళిదాసుయాజిగారి ఆద్వర్యంలో వేమకోటివారివీధిలో ఆయన గృహం నందు కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణం ముందుగా సీతమ్మ మంగళ సూత్రాన్ని ఆడపడుచు లు, ముత్తాయిదువుల మెడలో వేదమాంత్రాల మధ్య ధరించారు.ఆగమ శాస్త్రం ప్రకారం అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 11.56"ని.లకు సీతారాముల శిరస్సులపై వేదవిధులైన ముట్నూరు లక్ష్మీనరశింహాశర్మ, కాళిదాసుయాజి కుటుంబ సభ్యులు జీలకర్ర, బెల్లం ఉంచారు. తాళిబొట్టుతో కూడిన మంగళ సూత్రాన్ని రాముని సీతమ్మను దేవిప్యమానంగా అలంకరించారు.మంగళసూత్రధారణ అనంతరం సీతమ్మ, రామయ్యల తలంబ్రాల వేడుక జరిగింది. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించిన వేలాది మంది భక్తులు భక్తిపారవశ్యంలో మునిగి తేలారు.సీతరాముల కళ్యాణాన్ని కనులారా వీక్షించి భక్తజనం తరించారు. సీతారాముల వారివివాహమహోత్సవాన్నిపురస్కరించుకుని పెళ్లికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు పీడిక రాజన్నదొర,నూతన వస్త్రములు మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాశ్ నారాయణ,



మున్సిపల్ కౌన్సిలర్ బెలగాం కరుణ సమర్పించారు.సీతారాములు కళ్యాణం అనంతరం సీతరాముల కల్యాణ తాళంబ్రాలను భక్తులు అందరు కళ్ళకు అద్దుకుని తాళంబ్రాలను తలపై వేసుకుని సీతారాములు కు నమస్కారాలు చేశారు.ఈ కల్యాణ మహోత్సవం ను పురస్కరించుకొని కాళిదాసుయాజి శర్మ మాట్లాడుతూ సత్యం,ధర్మం, న్యాయం, రాజ్యపాలన,తల్లి,తండ్రీ,భార్య,సోదరులతో ఎలా మెలగాలని భావితరాలకు అమృతం పంచిన సీతారాములు ఆదర్శప్రాయులని అన్నారు. సీతారాముల కళ్యాణం చేయుటకు ప్రతి సంవత్సవరం అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు.అనంతరం తీర్ద ప్రసాదలను స్వీకరించారు.సహకరించిన అందరికి సీతారాముల ఆశిష్యులుంటాయన్నారు తెలిపారు.సాయంత్రం శ్రీసీతారామ,లక్ష్మణ, ఆంజనేయ స్వామివార్ల తిరువీధి కార్యక్రమంలో ఉత్సవ విగ్రహాలు ను ఊరేగింపు కార్యక్రమం లో భక్తులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారున్నారు. ఈ కార్యక్రమం లో కాళిదాసు యాజీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లిలో టీటీడీఎస్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**గరుగుబిల్లి,ఏప్రిల్ 6,మేజర్ న్యూస్:** శ్రీరామనవమి సందర్భముగా తోటపల్లి శ్రీకోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి మరియు శ్రీకోదండరామస్వామి ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమము ను నిర్వహించారు.ఈమేరకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయా ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాద మును స్వీకరించారు.ఈకార్యక్రమం లో అన్నప్రసాద వితరణ కార్యక్రమం కమిటీ చైర్మన్ మోనంగి ప్రకాష్, మార్కొండ పకీరునాయుడు, మార్కొండ వాసుదేవరావు, దుర్గా రావు,అప్పారావు, మార్కొండ నూకమునాయుడు, కృష్ణ, గోవింద రావు,మహిళా వాలంటీర్లు రామిశెట్టి నిర్మల,సరళ,యామిని, జ్యోతి,తది తరులు తమ వంతు సహకారం అందించారు.పెదబొండపల్లి లో అంగరంగ వైభవంగా శ్రీసీతారామ స్వామివారి కల్యాణం

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవము





**పార్వతీపురం ,ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** శ్రీరామనవమి సందర్భముగా పెదబొండపల్లి గ్రామం లో శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ఆదివారం శ్రీసీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్స వమును అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈమేరకు ఉదయం శ్రీరామ సుప్రభాతసేవ,ఆరాధన మంగళశాసనములు ,తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ఉదయం 9గంటలకు శ్రీ కోదండరామ స్వామి ఆలయ ప్రాంగ ణంలో శ్రీఅఖిలాండకోటి బ్రహ్మాండ నాయకులు పురాణ పురుషోత్తము డు, వేదాంతవేద్యుడు,దేవాది దేవుడైన,శ్రీసీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవమును ఆలయ అర్చకులు తిరునగరి మురళి కృష్ణ ఆధ్వర్యంలో రుత్వికులు కల్యాణ అర్చకులు ప్రాత నాగభూషణం ఆధ్వర్యంలో తదితరులు అతి వైభవంగా నిర్వహించడ%శీ% జరిగిందని పేర్కొన్నారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీస్వామివారికి, అమ్మ వారికి ,ఉత్సవమూర్తులకు మరియు అర్చకస్వాములకు ,దీక్ష వస్త్రములు, అందజేయడం జరిగింది. సీతారామస్వామి కళ్యాణం అనంతరం సీతారాములు కొలువైన ఇత్తడి చెట్టు ను ఉత్సవ విగ్రహాలు ను గ్రామ పురవేధులలో ఊరేగించి భక్తులు సీతారాములు అస్వీరదాలను తీసుకున్నారు. తీర్ద ప్రసాదాలు ను, కల్యాణ తాళంబ్రాలను స్వీకరించారు. అనంతరం సుమారు 3000మందికి అన్నదానం కార్యక్రమం న్ని నిర్వహించారు అదే విధంగా కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకుతీర్ద ప్రసాదాలు అందజేశారు. కళ్యాణంతళంబ్రాలనుఅందజేశారు. ఈకార్యక్రమం లో గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**లక్కవరపుకోట, ఏప్రిల్ 6 మేజర్ న్యూస్:** మండలములో మల్లివీడు గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎల్ కోట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కోన మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి లెంక చంద్రరావు, మాజీ అధ్యక్షులు సిహెచ్ అప్పారావు, బి సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎస్ నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోన మోహన్ రావు, మాట్లాడుతూ 1952 లో ఏర్పడిన భారతీయ జనసంఘ్ పార్టీ 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీగా ఆవిర్భవించింది అని తెలియజేశారు. 1984లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కేవలం రెండు ఎం పీ సీట్లు మాత్రమే గెలవడంతో కాంగ్రెస్, ఇతర పార్టీలు కమలం బురదలో పుట్టిందని అవహేళన చేశారు. ఎల్కే అద్వానీ వాజ్ పేయి కృషితో 1996 లో161 సీట్లతో మిత్రపక్షలతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కోటలో డీఎంకే మద్దతు ఉపసంహరణ వలన ప్రభుత్వం కుప్పకూలింది 1998 ఎన్నికల్లో 182 సీట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 13 నెలలకి అవిశ్వాస తీర్మానంలో ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వం కోల్పోయిందని 1999 ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీతో ఐదేళ్లు సుపరిపాలన అందించింది అన్నారు . తర్వాత పదేళ్లు అధికారానికి దూరమైనా కాంగ్రెస్ పాలనలో విసిగెత్తున ప్రజలు వరుసగా మూడుసార్లు గుజరాత్ ప్రధానిగా పనిచేసిన నరేంద్ర మోడీ గారు ప్రధాని కావాలని 2014 సం" లో జరిగిన ఎన్నికల్లో బిజెపి 282 గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. నాటి నుంచి నేటి వరకు హ్యాట్రిక్ విజయాలను నమోదు చేసి ప్రజలకు సుపరిపాలన అందడమే కాక, దేశ రక్షణలో చైనా,పాకిస్తాన్ కుట్రలను సమర్ధవంతంగా ఎదుర్కొంటుంది అన్నారు . దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ నాలుగో స్థానంలో నిలబెట్టింది. స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ముంబై, హైదరాబాద్, జమ్మూ కాశ్మీర్ లాంటి నగరాల్లో తిరగాలంటే ఉగ్రవాదులు మరియు బాంబు దాడులతో



ప్రజలు భయపడేవారు. కానీ నేటి బిజెపి ప్రభుత్వంలో రక్షణ వ్యవస్థ సక్రమంగా ఉండడంతో ప్రజలు ధైర్యంగా జీవిస్తున్నారన్నారు . బిజెపి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి పథకాలు అందడంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారు. అని తెలియజేశారు. మాజీ అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ ఒకే దేశం ఒకే జెండా అనే నినాదంతో ఆర్టికల్ 370 రద్దు, త్రిపుల్ తలాక్ రద్దు, రాజకీయాల్లో మహిళకు 33% రిజర్వేషన్ కల్పిస్తూ మహిళను గౌరవించే పార్టీ బిజెపి అని తెలియజేశారు. కరోనా సమయంలో మన శాస్త్రవేత్తలు కనుగొన్న వ్యాక్సిన్ తో విదేశీయుల ప్రాణాలను కాపాడడం ద్వారా మన దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది అని నేడు బిజెపి ప్రభుత్వంలో అంతరిక్ష పరిశోధనలోను, ఆయుధాల తయారీలోనూ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలోనూ, వ్యాక్సిన్ తయారు చేయడం లోను, ఆర్థిక వ్యవస్థ మెరుగుపరచడంలోనూ, ఈ ప్రపంచానికి మన దేశ గొప్పతనాన్ని చాటుతున్నాం అన్నారు అన్ని రంగాల్లోనూ అమెరికా చైనాలతో పోటీ పడుతున్నాం అని నాడు కాంగ్రెస్ ప్రభుత్వం లో విదేశీ అధ్యక్షులకు మన ప్రధానులు తలవంచి సలాం కొట్టే స్థాయి నుంచి నేడు బిజెపి ప్రభుత్వం వద్దకు విదేశీ అధ్యక్షులు సాయం కోరడానికి వస్తున్నారంటే నేటి ప్రభుత్వ పరిపాలన గొప్పతనంగా పేర్కొన్నారు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న అయోధ్య రామ మందిరం నిర్మాణం బిజెపి ప్రభుత్వం చేసింది. వరుసగా మూడోసారి బిజెపి విజయం సాధించిందన్నారు.

# సింగుపురం మెగా క్రికెట్ పోటీల్లో కురుపాం పోలీస్ టీం విజేత



గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 6 మేజర్ న్యూస్: కురుపాం మండలం, సింగుపురం గ్రామంలో గత 20 రోజులుగా శ్రీ జాకారమ్మ తల్లి యూత్ ఆధ్వర్యంలో జరిగిన మెగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో విజేతగా కురుపాం పోలీస్ టీం గెలుపొందారు. ఆదివారం రసవత్తరంగా జరిగిన ఫైనల్ పోటీల్లో బెల్లిడి జట్టుపై ఎల్విన్ పేట సీఐ బి. హరి ఆధ్వర్యంలో పోలీస్ టీం విజయం సాధించింది. ఈ పోటీల్లో గెలుపొందిన విన్నర్స్ కు 20,000 తో పాటు ట్రోఫీని మాజీ పార్లమెంట్ సభ్యులు వైరిచర్ల ప్రదీప్ చంద్ర దేవ్ అందించారు.అలాగే రన్నర్స్ గా నిలిచిన బెల్లిడి జట్టుకు పదివేల రూపాయలతో పాటు, ట్రోఫీని ఎల్విన్ పేట సిఐ బి. హరి అందించారు.

# మన బొబ్బిలి కళామతల్లి ముద్దు బిడ్డ ఘనత

## ఈటీవీ శ్రీదేవి డ్రామా కంపెనీ షో లో పాల్గొన్న బొబ్బిలి కోలాటం బృందం




**బొబ్బిలి ఏప్రిల్ 06: మేజర్ న్యూస్:** బొబ్బిలి కళారంగ చరిత్రలో ఓ మరపురాని అమోఘమైన ఘట్టం ఆవిష్కరింపబడుతోంది. మునుపెన్నడూ దక్కని ఓ అరుదైన గౌరవం దక్కబోతోంది కనీ వినీ ఎరుగని రీతిలో కళారంగాన అప్రతిహతంగా వెలుగొందుతున్న మన కళామతల్లి ముద్దుబిడ్డ గేదెల కరుణకుమార్ సాధించిన అరుదైన ఘనత గా చెప్పుకోవచ్చు. తాను ఒక కోలాటం గురువు గా, కొరియోగ్రాఫర్ గా,విలక్షణ నటునిగా ఎదుగుతూ మీడియాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ టీవీ లో ప్రసారమవుతున్న శ్రీదేవి డ్రామా కంపెనీ వేదికపై తను ఏర్పరచిన బొబ్బిలి మల్టీ టాలెంట్స్ గ్రూప్ తరపున తన కోలాటం బృందానికి ప్రదర్శించే అవకాశం రావడం జరిగింది.అలాగే షూటింగ్ జరువుకోవడం, అక్కడ రష్మీ గౌతం, ఇంద్రజ ,జబర్దస్త్ టీమ్ వారి ప్రశంసలు పొందడం అనూహ్యంగా ,అద్భుతంగా, జరిగింది.ఈ రోజు అనగా 6/4/25 ఆదివారం మధ్యాహ్నం 1 గంటకి శ్రీదేవి డ్రామా కంపెనీ లో ప్రసారం అవ్వడం తో బొబ్బిలి ప్రజలు అందరు తిలకించారు. మన యువకెరటం కరుణకుమార్ అనే అణిముత్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు.

## అతి వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



**రామభద్రపురం ఏప్రిల్ 06: మేజర్ న్యూస్:** మండలంలో వివిధగ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు కన్నులు పండగ జరిగాయి కొండ కేంగవఆరిక తోట పాతరేగ కొత్తరేగదుప్పలపూడి నరసాపురం నాయుడు వలస వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి పండ గా అతి వైభవంగా జరిగాయి హిందువులు పండుగలో శ్రీరామ నవమి అతి ముఖ్యమైనదిగా భక్తులు భావిస్తారు సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామికళ్యాణ అనంతరం సాయంకాలం స్వామివారిని తిరివీధుల్లో హరినామ సంకీర్తనలతో పాటు వివిధ సంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్న దానంకార్యక్రమం గ్రామాలు నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొంటారు.

# మండు వేసవిలో మతిస్థిమితం లేని వారిని ఆదుకోండి



**విశాఖపట్నం ,ఏప్రిల్ 6 , మేజర్ న్యూస్:** మండు వేసవిలో మతిస్థిమితం లేని వారిని ఆదుకోవాలని స్వేచ్ఛ ప్రియ ఫౌండేషన్ (యానీ హన్నా హెూం) అధ్యక్షులు ఎస్ అనురాధ కోరారు. ఆదివారం సాయంత్రం జ్ఞానాపురం రైల్వేస్టేషన్ ప్రాంతంలో ఉన్న అనాధలు, మతిస్థిమితం లేని వారికి తల వెంట్రుకలు, గెడ్డం తొలగించి స్నానం చేయించి ఉతికిన బట్టలు తొడిగించిన తర్వాత ఆమె మాట్లాడారు.నగరం లో చాలామంది రోడ్లు మీద తమ జీవితాలను వెళ్లబుచ్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారికి ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని కోరారు. ఇలాంటి వారికి తాము ప్రతీ ఆదివారం సేవలు అందిస్తున్నామన్నారు. ఈమె తనకు రోడ్లు మీద తిరుగుతూ, రోడ్ల ప్రక్కనే పడుకుంటూ ఎండకు ఎండి, వానకు తడుస్తూ ఉండె వాళ్ళను చూసి మనసు ద్రవించిందన్నారు. పలువురు మిత్రుల సహాయంతో వారికి నీరు, ఆహారం అందించడం, స్నానం చేయించి ఉతికిన బట్టలు తొడిగించడం, పిచ్చి పిచ్చిగా ఉన్న తల వెంట్రుకలు, గెడ్డం తొలగించడం వంటి సేవలను అందిస్తున్నామని వివరించారు.

హరిత కార్యకర్త ఐ కృష్ణ కుమారి మాట్లాడుతూ స్వేచ్ఛ ప్రియ ఫౌండేషన్ వాళ్ళు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు చూసి నచ్చి వారికి స్వచ్ఛందంగా సహకారం అందిస్తున్నామని వివరించారు. వీళ్ళు అందరూ తాగడానికి మంచి నీళ్ళు లేక ఎక్కడ పడితే అక్కడ లభించే నీరు తాగి అనారోగ్యానికి గురి అవుతున్నారు అని వివరించారు. అలాగే స్నానం చేయక చర్మ వ్యాధులతో బాధపడుతున్నారని వివరించారు.

వాలంటీర్ లక్ష్మి మాట్లాడుతూ విశాఖపట్నం రహదారి ప్రక్కన పేవ్ మెంట్ లో మీద పాడుకుంటూ, స్నానం లేకుండా విరాగి గా ఉండే వాళ్ళను ఆదుకోవాలని, వారికి తల వెంట్రుకలు గెడ్డం తొలగించాలని, రోజు స్నానం చేయించి ఉతికిన బట్టలు వేసుకునెలా చూడండని కోరారు ఈ కార్యక్రమంలో వాలంటీర్స్ సురేష్ , ప్రశాంత్ తదితరులు పాల్గొని సహకారం అందించారు.

# పెద్దూరు గ్రామంలో అత్యంత వైభవంగా
# శ్రీరామనవమి కల్యాణ వేడుకలు



**(పార్వతీపురం మన్యం(పెద్దూరు)- ఏప్రిల్ 06):** లోకాభిరాముడు, జగదభిరాముడు ఆశీస్సులు పెద్దూరు గ్రామ ప్రజలపై పుష్కలంగా ఉండాలని కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత, విశాఖ విద్యాదాత, ప్రముఖ సంఘసేవకులు డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. ఆదివారం పెద్దూరు గ్రామం మొత్తం శ్రీరామనామ జపంతో మార్మోగింది.. ఊరంత పందిళ్లు, తాళాలు, మేళాలు తప్పెట్లతో శ్రీరామనవమి సందర్భంగా అత్యంత వైభవంగా రాములోరి కళ్యాణ వేడుక గ్రామం మొత్తం అంతా కలిసి ఒకేచోట పెద్దఎత్తున జరిపి శ్రీరామచంద్రమూర్తి కృపకు పాత్రులయ్యారు. గ్రామస్తులు, మహాన్నదాత డా.కంచర్ల అచ్యుతరావు రూ.1 లక్ష ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన భారీ అన్నదాన వితరణలో భక్తులు, గ్రామస్తులు అశేషంగా పాల్గొని శ్రీరాముని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా డా.కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, పెద్దూరు గ్రామంలో ఏళ్లనాటి ఆచారం గ్రామస్తులం అంతా కలిసి ఒకేచోట శ్రీరామ నవమి ఉత్సవాలు జరుపుకుంటామని, సామూహిక అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటామని అన్నారు. ఏ గ్రామంలో అయితే నిత్యం శ్రీరామనామ జపం చేస్తారో.. ఎక్కడైతే రామాలయాలను అభివృద్ధి చేసుకుంటారో ఆ గ్రామం శుభిక్షింగా వుంటుందని తన ప్రగాఢ నమ్మకమని అన్నారు. లోక రక్షకుడు, జగబిరాముడు కొలువైన రామాలయాలు ప్రతీ గ్రామంలోనూ వెలవాలని, దానికి గ్రామపెద్దలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. అంతేకాకుండా నాటి సనాతన ధర్మం సంస్కృతిని తిరిగి నేటి యువతకు తెలియజేయాలని కోరారు. రామాలయంలో నిత్యం హరిభజనలు, ప్రత్యేక పూజలు, దూపదీప నైవేద్యాలు సమర్పణ జరగాలన్నారు. తద్వారా గ్రామం అంతా భక్తిబావం వెల్లివిరుస్తుందన్నారు. ఏటా మాదిరిగానే ఈ ఏడాది శ్రీరామనవమికి అన్నదానికి ఆ శ్రీరామచంద్రుని ఆశీస్సులతో సహకారం అందించే భాగ్యం దక్కిందన్నారు. యువతలో భక్తిభావం పెరిగి, గ్రామంలోని దైవిక కార్యక్రమాలు నిత్యం జరిగేందుకు, గ్రామ, ఆలయాభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా సహకారం అందిస్తానని ఈ సందర్భంగా డా.కంచర్ల భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా.కంచర్ల యువసేన సభ్యులు, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు పార్వతీపురం మన్యం ప్రతినిధులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవం

**రూపాకుల రవికుమార్**

పద్మనాభం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ :

సాధారణ కార్యకర్తలే పార్టీకి పునాది అని భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ%శీ% లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి వైద్య విభాగం కన్వీనర్, పద్మనాభం మండల ఇంచార్జ్ రూపాకుల రవికుమార్ పేర్కొన్నారు. పద్మనాభం మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు సిరిపురపు వెంకటరావు, కలగర్ల పేర్రాజు పర్యవేక్షణలో బిజెపి 46 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పలు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. పద్మనాభం పార్టీ కార్యాలయం ఆవరణ లో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షులు తమటపు నాగమణి పార్టీ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా రూపాకుల రవికుమార్ ప్రసంగిస్తూ 1980 వ సంవత్సరంలో ఇద్దరు పార్లమెంట్ సభ్యులైన స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పాయ్, లాల్ కిషన్ అద్వానీ ల నాయకత్వంలో ఆవిర్భవించి ప్రయాణం సాగించిన బిజెపి హ్యాట్రిక్ విజయంతో భారతదేశాన్ని పరిపాలిస్తుందని తెలిపారు. దేశ ప్రధాని మోడీ నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు 2014 నుంచి నేటి వరకు దేశమును ప్రగతి పద%శీ% లో నిలుపుటకు కృషి చేస్తున్నారని అన్నారు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ , పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ , స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయ్, భారతరత్న పురస్కార గ్రహీత లాల్ కృష్ణ అద్వానీ ల కృషితో నేడు దేశము ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే 10 కోట్ల మందికి పైగా కార్యకర్తలు ఉన్న అతి పెద్ద రాజకీయ పార్టీ బిజెపి మాత్రమే అని తెలిపారు. పార్టీ మండల అధ్యక్షులు తమటపు నాగమణి మాట్లాడుతూ దేశంలో అన్ని రంగాలలో మహిళ రిజర్వేషన్ కల్పించిన ఘనత ప్రధాని మోడీ కే దక్కుతుందని పేర్కొన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా మోడీ అడుగులు వేస్తున్నారని, ప్రధాని కృషి వలనే వివిధ రంగాలలో మహిళలు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని ఆమె తెలిపారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా రెడ్డిపల్లి గ్రామం లో మండల బిజెపి మాజీ అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో , కురపల్లి గ్రామంలో మండల బిజెపి



ఉపాధ్యక్షుడు పాలూరి కృష్ణారావు ఆధ్వర్యంలో , రేవిడి గ్రామంలో మండల బిజెపి కార్యదర్శి మరగడ గౌరీ రెడ్డి ఆధ్వర్యంలో, పాండ్రంగి గ్రామంలో మండల బిజెపి ఉపాధ్యక్షులు మత్స సోమేశ్వరరావు ఆధ్వర్యంలో బిజెపి 46 వ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ జెండాకు వందన సమర్పణ చేసి ప్రధాని మోడీ అమలు చేస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాంతాల్లో ప్రజలకు పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాలలో మండల బిజెపి ఉపాధ్యక్షులు రేవిడి వెంకటలక్ష్మి, గెద్ద అప్పలనాయుడు లు, యువ మోర్చా అధ్యక్షులు జొన్నాడ గౌరీ అప్పారావు, దళిత మోర్చా అధ్యక్షులు కడితి ఈశ్వరరావు , మహిళా మోర్చా అధ్యక్షులు కంటుబోతు సత్యవతి , పెంట గుండం చెరువు నీటి సంఘం ఉపాధ్యక్షురాలు కొల్లి రామలక్ష్మి, పి జే బీ కుమార్,వానపల్లి నారాయణరావు, డాక్టర్ వాయునందన రావు చెన్నయ్య,శంకర్రావు, గణేష్, పవన్ ప్రసాద్, అధిక సంఖ్యలో కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు

# నేడు అరకులోయలో యోగాసనాలు

అరకులోయ, ఏప్రిల్ 6,మేజర్ న్యూస్:

ఆంధ్రా ఊటీగా పేరొందిన అందచందాల అరకులోయలో ఈనెల7వ తేదీ సోమవారం యోగాసనాలు నిర్వహించనున్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో యోగాసనాల కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. 20వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు 108 నిమిషాల్లో 108 రకాల యోగాసనాలు (సూర్య నమస్కారాలు) చేసే విధంగా ఇక్కడ అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఆరోగ్యాన్ని సంరక్షించడంతో పాటు ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయకు దేశ,విదేశీ పర్యాటకుల తాకిడి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక మెగా యోగ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. విద్యనభ్యసిస్తున్న వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులతో సూర్య నమస్కారాలతో కూడిన యోగాసనాలు నిర్వహించి రికార్డు సృష్టించాలని భావించిన ప్రభుత్వ ఉన్నతాధికారులు యోగాసనాల కార్యక్రమాల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ,పాడేరు సబ్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్,గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు



ఎల్. రజని,ఇతర ప్రభుత్వ శాఖల జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజు పాడేరు నుంచి అరకులోయకు చేరుకొని యోగసనాలు చేసే విద్యార్థినీ,విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పక్కాగా ఏర్పాట్లను పూర్తి చేశారు. మెగా యోగాసనాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను అధికారులు ఆహ్వానించారు. మెగా యోగాసనాల కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్,సబ్ కలెక్టర్ ఆదివారం పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు

## శ్రీరామనవమి సదర్భంగా పలుప్రాంతాల్లో గుడ్డ సంచులు పంపిణీ చేసిన జేడీ ఫౌండేషన్



అక్కయ్యపాలెం ఏప్రిల్ 6 మేజర్ న్యూస్

శ్రీ రామనవమి సంధ్భంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీబీఐ మాజీ జేడీ శ్రీ వి వి లక్ష్మీనారాయణ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పూర్ణ మార్కెట్,సీతమ్మధార బృందావన్ పార్క్ , ఆక్సిజన్ టవర్స్ తదితర ప్రాంతాల్లో శ్రీ సీతారాముని కళ్యాణం జరిగిన మండపాలలో గుడ్డ సంచులను పంపిణీ చేయడం జరిగింది ఈసందర్భంగా పర్యావరణానికి అనుగుణంగా పండుగలు ఉత్సవాలు నిర్వహించాలని ఫౌండేషన్ సభ్యులు భక్తులను కోరారు ఈకార్యక్రమంలో ఉత్తరాంధ్ర కన్వీనర్ శ్రీమతి కారుమూడి అను ,పాపోప్పు నాగేశ్వరరావు ,జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు..




## ప్రవేశం రద్దు.

డుంబ్రిగుడ, ఏప్రిల్ 06, మేజర్ న్యూస్:-

ఈనెల 7న పర్యటక కేంద్రం చాపరాయి జలపాతంలో పర్యాటకుల ప్రవేశం రద్దు చేస్తున్నట్లు ఐ టి డి ఏ ఇన్చార్జ్ పిఓ, జాయింట్ కలెక్టర్ వి అభిషేక్ గౌడ్ తెలిపారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రవేశం రద్దు చేస్తున్నట్లు చెప్పారు. పర్యాటకులు దీన్ని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## క్షత్రియ కళ్యాణ మండపంలో శ్రీరామనవమి వేడుకలు



అక్కయ్యపాలెం ఏప్రిల్ 6 మేజర్ న్యూస్

శ్రీరామనవమి సందర్భంగా సీతమ్మధార క్షత్రియ కళ్యాణ మండపంలో క్షత్రియ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సిరి వేంకటేశ్వర డవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె కె రాజు దంపతులు, యు వి ఎస్ శివకుమార్ దంపతులు సీతారాముల కళ్యాణం ఘనంగా జరిపించారు. అనంతరం భక్తులకు పూజా తలంబ్రాలు పంపిణీ చేసి , అన్నప్రసాధన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సంక్షేమ సమితి అధ్యక్షులు డి తిరుపతి రాజు, కార్యదర్శి ఆర్ వి గణపతిరాజు మరియు క్షత్రియ సంక్షేమ సమితి సభ్యులు పెద్దలు, వేలాది మంది భక్తులు పాల్గొని ఆ సీతారాములవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు

## వైభవంగా సీతారాముల వారి కళ్యాణం



గాజువాక, ఏప్రిల్ 6 , మేజర్ న్యూస్

ఉక్కు నిర్వాసిత గ్రామాల్లో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకుని సీతారాముల వారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. నెల్లిమక్కు లో కొలువైన సీతారాములు వారి ఆలయం లో అర్చకులు చతుర్వేద పారాయణం తో సీతారాములు కళ్యాణం మేళా తాళాలతో, బాజా భజంత్రిలతో కడు రమ్యంగా నిర్వహించారు. రామాలయం నూతన కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణం అనంతరం భారీ అన్న సమరాధన నిర్వహించారు. సీతారాములను న్యూ పోర్ట్ సిఐ టి. కామేశ్వరరావు, ఎస్ఐ శ్యామలరావు సిబ్బంది తో వచ్చి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో నెల్లిముక్కు గ్రామ పంచాయతీ పెద్దలు గోందేశీ మహేశ్వర రెడ్డి, పులి రమణారెడ్డి, గోందేశీ అప్పల రెడ్డి యేల్లేటి శ్రీనివాసరావు, మొల్లి రమణ, కె ఎన్ రెడ్డి, పాల అప్పలరెడ్డి, పిట్ట గురునాద్, కోరిబిల్లి గోవింద్, ముద్దుర్తి శ్రీరామమూర్తి , పాల భూలోక రెడ్డి,ఆలయ కమిటీ ప్రతినిధులు పేరయ్య శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్, అప్పలరెడ్డి తదితరులు ఈ కార్యక్రమలను పర్యవేక్షించారు.

# ఓక్రిడ్జ్ విశాఖపట్నం-2025 బ్యాచ్ గ్రాడ్యుయేషన్ వేడుక ఘనంగా నిర్వహణ



భీమునిపట్నం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ : ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, విశాఖపట్నం వారు, గ్రే2025డ్ 12 సి బి ఎస్ ఇ మరియు ఇంటర్నేషనల్ బాకలౌరియట్ డిప్లొమా ప్రోగ్రాం విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డేను 6 ఏప్రిల్ ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం శోభాయాత్రతో ప్రారంభమైంది, దీంట్లో విద్యార్థులు ఉపాధ్యాయుల సాన్నిధ్యంలో వేడుక ప్రాంగణంలోకి ప్రవేశించారు. అనంతరం జరిగిన నృత్య ప్రదర్శన, వేడుకకు ఆసక్తికరమైన ప్రారంభాన్ని అందించింది. ఈ సందర్భంగా సి బి ఎస్ ఇ మరియు ఐ బి డి పి ప్రోగ్రాముల నుండి ఒక్కొక్కరు వాలెడిక్టోరియన్‌గా సత్కరించబడ్డారు. అదనంగా, ప్రతి ప్రోగ్రామ్ నుండి ఒక విద్యార్థి వివిధ అంశాల్లో ప్రదర్శించిన విద్యా ప్రావీణ్యం కోసం పురస్కరించబడ్డారు. వాలెడిక్టోరియన్లు తమకు ఓక్రిడ్జ్‌లో గడిచిన రోజులను గుర్తు చేసుకుంటూ, ఉపాధ్యాయులు మరియు సహచరుల పట్ల కృతజ్ఞతను తెలియజేసారు. వారు ఎదుగుదల, సహనం మరియు భవిష్యత్తుపై తామెరిగిన విలువైన పాఠాలను పంచుకున్నారు.ప్రిన్సిపాల్ శ్రీమతి శైలా భామిడిపాటి 2025 బ్యాచ్ విద్యార్థుల అకడెమిక్ మరియు వ్యక్తిగత విజయాలను ప్రస్తావిస్తూ, ధర్మబద్ధత మరియు దయా గుణాల ప్రాధాన్యాన్ని వివరించారు. విద్యార్థులు తమ ఉత్సాహం మరియు శక్తిని విశ్వాసంతో ప్రపంచం వైపు తీసుకెళ్లాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టోఫర్ షార్ట్, విద్యార్థులు భవిష్యత్తు దశను విశాల దృక్కోణంతో స్వీకరించాలని, ప్రతి అవకాశాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో విజయం సాధించేందుకు గౌరవం మరియు నిరంతర శ్రమ ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.2025 బ్యాచ్ విద్యార్థులు ప్రపంచంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న వేళ, ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ వారిని గర్వంతో ముందుకు సాగనుబడుతోందని అన్నారు.

# పవన్ పర్యటనలో ఏర్పాట్లు పూర్తి




దుంబ్రిగుడ, ఏప్రిల్ 06, మేజర్ న్యూస్:-

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండు రోజుల పర్యటనలో బాగంగా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. చాపరాయి జలపాతం లో ముత్యాలమ్మను దర్శించనున్నారు. అనంతరం గెడ్డ మీదుగా పీవిటీజీ గ్రామం పెదపాడుకు చేరుకుంటారు. పీఎం జన్మన్ గృహ నిర్మాణాలను పరిశీలించనున్నారు. గ్రామస్థులతో ముఖాముఖీగా మాట్లాడతారు. అక్కడి నుంచి మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో చేరుకుని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. పవన్ పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ అబిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పర్యవేక్షిస్తూ ముమ్మర ఏర్పాట్లను చేస్తున్నారు. చాపరాయి, పెదపాడు, సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. సభా ప్రాంగణంలో ఎనిమిది వేల మంది కూర్చునేలా చర్యలు చేపడుతున్నారు. గట్టి భద్రత మధ్య పర్యటన కొనసాగనుంది.

# అంగ రంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



కశింకోట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్

శ్రీరామనవమి వేడుకలు కశింకోటలో ఆదివారం ఘనంగా జరిగాయి. కశింకోట శ్రీ కోదండరామ ఆలయంలో శ్రీమన్ రేజేటి రామాచార్యులు, రేజేటి మారుతి, దేవాదాయ శాఖ కార్యనిర్వాహ కార్యదర్శి విఎస్ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారి ఆలయంలో ఆదివారం ఉదయం నుండి సీతారాముల వారికి ప్రత్యేక పూజలు జరిపించారు అనంతరం కళ్యాణ మండపంలో శ్రీ సీతారాముల వారికి అత్యంత వైభవంగా వేదమంత్రాల సాక్షిగా కళ్యాణం జరిపించారు. స్వామి వారి కళ్యాణం లో భక్తులు అధికంగా పాల్గొని సీతారాముల కల్యాణాన్ని తిలకించారు. సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. గోవిందరావు కాలనీ నుండి మహిళ భక్తులు సీతారాముల వారికి సారే సమర్పించారు. శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు రేజేటి మారుతి, దేవదాయ శాఖ ఈవో సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ కోదండ రామాలయంలో పూర్వ వైభవంగా మారుతి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం జరిపించడంతో మారుతిని కశింకోట లో ప్రజలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తాకాసి కృష్ణ, రెడ్డి త్రినాథ్ కందాల జగన్నాథరావు, సీష్టి అప్పారావు, వేగిరామరాజు, సూరిశెట్టి సూర్య తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాలలో సీసీ కెమెరాలు అమర్చాలి



**కశింకోట సిఐ అల్లు స్వామి నాయుడు**

కశింకోట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్‌బీ

మండలంలోని గల గ్రామాలలో ఉన్న ఆలయాలలో గ్రామస్తులు లేదా ఉత్సవ కమిటీ వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు పిలుపునిచ్చారు. సీసీ కెమెరాలు అమర్చడం వలన ఆలయాలలో దొంగతనాలకు, దోపిడీలకు తావుండదని అన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసే బాధ్యత యువత పైనే ఉందన్నారు. గ్రామాలలో యువత సమాజ హిత కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇలాంటి కార్యక్రమాల వలన గ్రామాలలో హింసాత్మక సంఘటనలు జరగకుండా ఉంటాయన్నారు. మండల ప్రజలు పోలీసు వారికి సహకరించాలన్నారు. పోలీసులు ప్రజల రక్షణకై పని చేస్తున్నారని సిఐ స్వామి నాయుడు చెప్పారు.



## గొలుగొండ మండలంలో
## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

గొలుగొండ ఏప్రిల్ 6 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలోరావణాపల్లి గ్రామంలో పంచాయతీసర్పంచ్ కొల్లి సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామ ప్రజలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో రామయ్య తండ్రి సీతమ్మ తల్లి వివాహ వేడుకను ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రధాన మండపంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద జరిపించారు. ముందుగా సత్యనారాయణ దంపతులు స్వామి వారికి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి శ్రీ సీతారాముల కల్యాణాన్ని జరిపించారు. రక్షణ కంకణాలు వేదపండితులు వివాహ వేడుకలో పాల్గొన్న వారికి కట్టించి సీతమ్మవారిని శ్రీరామచంద్రునికి ముత్యాల తలంబ్రాలతో ఈ యొక్క కార్యక్రమాన్ని పూర్తి చేశారు అనంతరం భక్తులకు వివాహ భోజనాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని పూజలు నిర్వహించారు

## ఎమ్మెల్యే చొరవతో మురుగు నీటి సమస్య కు పరిష్కారం.



కొత్తూరు ఏప్రిల్ 06(మేజర్ న్యూస్) కొత్తూరు మండలం లోని పాలకొండ -హడ్డు బంగి ఆర్ అండ్ బి రహదారి కి నివగాం యస్ సి వీధి వద్ద మురుగు నీటి సమస్య కు, అదేవిధంగా అలికాం బత్తిలి ఆర్ అండ్ బి ప్రధాన రహదారికి స్థానిక యస్ సి బాలూరు హాస్టల్ వద్ద మురుగు నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మురుగు కాలువలు నిర్మాణానికి 51లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు దేశం నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు తెలియ జేశారు. ఆయన తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ రెండు చోట్ల ప్రధాన ఆర్ అండ్ బి రహదారికి మురుగు కాలువలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్లు గుండా ప్రవహించడం తో ప్రజలు గత రెండేళ్లుకు పైగా ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్య ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టి కి తీసుకొని వెళ్లగా ఆయన చొరవతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి 51 లక్షలు రూపాయలు కాలువలు నిర్మాణానికి మంజూరు చేశారని ఆయన అన్నారు. ఈ రెండు చోట్ల మురుగు నీటి సమస్య పరిష్కారం చర్యలు తీసుకొన్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియ జేశారు. వైసీపీ ప్రభుత్వం నుండి మురుగు సమస్య ఉన్న అప్పటి ఎమ్మెల్యే పట్టించు కొనక పోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడినా అప్పటి పాలకులు సమస్యలు పరిష్కరించ కుండా విస్మరించారని అన్నారు. మీడియా సమసవేశంలో యల్ లక్ష్మీనారాయణ నాయుడు, కోయిలాపు సంజీవరావు,వడమ శ్రీనివాసరావు, బిల్లింగి సంజీవరావు, పడాల వెంకట కృష్ణ , పొగిరి రవి, గేదెల మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి



ఆమదాలవలస, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్

ఆమదాలవలస( శ్రీకాకుళం రోడ్డు) రైల్వే స్టేషన్ సమీపంలో ఊసవానిపేట రైల్వే గేటు వద్ద ఆదివారం వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతిని జేబులో ఉన్న ఓటర్ కార్డు ఆధారంగా అస్సాం రాష్ట్రానికి చెందిన బలిన్ దుర (25)గా గుర్తించినట్లు జి ఆర్ పి ఎస్సై మధుసూదనరావు తెలిపారు. ప్రయాణిస్తున్న రైలు నుంచి జారి పడడంతో మృతి చెంది ఉంటాడని భావిస్తున్నట్లు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## రమణబాబుకు జనజాగృతి సన్మానం

నరసన్నపేట ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ :

పలాస కాశీబుగ్గకు చెందిన ప్రముఖ సాహిత్య సేవా సంస్థ జనజాగృతి సాహితీ సాంస్కృతిక సమాఖ్య వారు మహా పర్వదినం శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటుచేసిన ఉత్కలాంధ్ర కవి సమ్మేళనంలో నరసన్నపేటకు చెందిన కవి రచయిత ఉదండ్రావు రమణబాబు తన కవితా గానంతో అద్భుతమైన ప్రతిభ కనబరచినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డా.తెప్పల కృష్ణమూర్తి , లయన్ డా.కుమార్ నాయక్ , గౌరవ సలహాదారు బమ్మిడి సుబ్బారావు,సంగీతశాఖ కార్యదర్శి ఉమామహేశ్వరి దుశ్శాలువ జ్ఞాపిక ప్రశంసాపత్రంతో సన్మానించారు

## లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు కు ఘన సన్మానం..



నరసన్నపేట ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ :

నరసన్నపేట మిలేనియం లయన్స్ క్లబ్ 25 సంవత్సరాల వేడుకలు.నరసన్నపేట మిలినియం లయన్స్ క్లబ్ సిల్వర్ జూబిలి వేడుకల్లో భాగంగా పూర్వపు అధ్యక్షులు ను ఘనంగా ఆదివారం సన్మానించారు. నరసన్నపేట సత్య కల్యాణ మండపంలో జరిగిన కార్య క్రమం లో పూర్వపు అధ్యక్షులు సదాశివుని క్రిష్ణ ను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ గవర్నర్ సుబ్బరాజు . మాజీ డి. జి. లు రమేష్ రాజు , వర్మ పాల్గొన్నారు. ఆర్ సి వి వి రంగనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో లయన్స్ క్లబ్ నరసన్నపేట అధ్యక్షులు రమణ సాహు, కార్యదర్శి కె. సాయిరాం, కోశాధికారి కోరాడ బుజ్జి, లతో పాటు స్థానిక పెద్దలు జోన్లో క్లబ్బుల ప్రతినిధులు హాజరయ్యారు.

## రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావాలి

### -ఎన్ఆర్ఐ లకు పిలుపునిచ్చిన కూన రవికుమార్



ఆమదాలవలస, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అమెరికాలో స్థిరపడిన తెలుగు రాష్ట్రానికి చెందిన ఎన్ ఆర్ ఐ ముందుకు రావాలని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి ఛైర్మన్ కూన రవికుమార్ పిలుపునిచ్చారు. అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్ లో ఎన్ఆర్ఐ లు ఏర్పాటు చేసిన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి- తెలుగుదేశం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తెలుగువారు అమెరికాలో అన్ని రంగాల్లో ఉన్నతమైన స్థానాల్లో ఉండటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అమెరికాలో స్థిరపడిన ఎన్ఆర్ఐ సోదరులందరూ ఆంధ్రప్రదేశ్, భారతదేశంలోను అన్ని రకాల పరిశ్రమలు పెట్టాలని కోరారు. మాతృభూమి రుణం తీర్చుకోవాలంటే ఆంధ్ర రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించాలని అన్నారు.

# 100 మంది దంపతులతో సీతారాముల కళ్యాణం మహోత్సవాలు

ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలంలో 30 గ్రామ పంచాయతీల్లో గల వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం రామాలయాల్లో, రామ మందిరాల్లో శ్రీరామనమని ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఆమదాలవలస మండలం బెలమాం గ్రామ పంచాయితీలో గల లొద్దలపేట గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయంలో 100 మంది దంపతులతో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. ఈ గ్రామంలో 1962వ సంవత్సరంలో సీతారాముల ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయాన్ని నిర్మించి నేటికీ 100 సంవత్సరాలు పూర్తి కావడంతో ఇటీవల గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయ శతాబ్ది ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించారు. అందుకే 100 సంవత్సరాల ఆలయానికి, 100 మంది దంపతులతో, నేటికి



100 కళ్యాణ మహోత్సవాన్ని పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తోపాటు, పరిసర ప్రాంతాల గ్రామానికి చెందిన భక్తులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా శ్రీ సీతారామ కళ్యాణ వేడుకలు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్: ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా మండలంలో ఊరురా వాడవాడల శ్రీ సీతారామకళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఊడికలపాడు గ్రామంలో శ్రీరామక్షేత్రంలో ఉదయం 9గంటల నుండి వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అభిషేక పూజలు నిర్వహంచారు. అనంతరం వేదపురోహితులు బ్రహ్మశ్రీ సుసరాపు చంద్రశేఖరశర్మ ఆద్వర్యంలో సుమారు 30 జంటలతో శ్రీసీతారామా కళ్యాణాన్ని కనులుపండుగగా జరిపించారు. ఈ కళ్యావైభోగాన్ని స్వగ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులంతా పెద్దసంఖ్యతో సీతారాములను దర్శించి, తిలకించి పులకించిపోయారు. మధ్యాహ్నం 12గంటలకు సుమారు 5వేలు మందికి అన్నసమారాధన జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సనపల కరుణ్‌కుమార్, గ్రామ పెద్దలు హనుమంతు వెంకటరావు, మెండ తిరుపతిరావు, నేతింటి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీరామనవమి సందర్భంగా కోటబొమ్మాళి మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామ శ్రీరామమందిరంలో పూజారి సత్యన్నారాయణ దంపతులచే ఘనంగా సీతారామకళ్యాణం నిర్వహించారు, గంగరాం, వెంకన్నపేట, యలమంచిలి, చిట్టేవలస, చవితిపేట, సుబ్బారావుపేట, కోటబొమ్మాళి గ్రామాలకు చెందిన పలు శ్రీరామమందిరాలు, రామాలయాల్లో నవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా బిజేపి అవిర్భావ దినోత్సవం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్: భారతీయ జనత పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం మండలంలో గల హరిశ్చంద్ర పురం, యలమంచిలి, గురువెళ్ళిపేట గ్రా మాల్లో ఆదివారం ఆయా పార్టీ నాయకులు ఘనంగా నిర్వ హించారు. హరిశ్చంద్ర పురంలో మండల బిజేపీ పార్టీ అద్యక్షుడు మెట్ట తిరుమలరావు, గురువెళ్ళి పేటలో బిజేపి నాయకుడు, మాజీ సైనిక అధికారి మెట్ట మన్మధరావు, యలమంచిలిలో బిజేపి నాయకులు కవిటి మన్మధరావు పార్టీ జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజేపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మునగపాక ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ మండలంలో ఉమ్మలాడ, నాగులపల్లి, తోతాడ, వాడ్రాపల్లి, నారాయుడుపాలెం, మూలపేట, అరబుపాలెం, కాకరాపల్లి తదితర గ్రామాలలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల బిజెపి అధ్యక్షులు మల్ల కాళేశ్వర రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కాలేశ్వరం మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగింది.నాటి నుండి నేటి వరకు నేషనల్ ఫస్ట్ - పార్టీ సెకండ్- సెల్ఫ్ లాస్ట్ అనే నినాదంతో ముందుకు వెళ్ళుతూఅంత్యోదయ సిద్ధాంతాన్ని ఆధారంగా పనిచేస్తూ, పార్టీ 2 ఎంపీ సీట్లతో ప్రారంభమై, నేడు 15 రాష్ట్రాలలో అధికారంలో ఉ న్నా మంటే, కోట్లలాది మంది కార్యకర్తల నిబద్ధత, జాతీయభావం కారణం అని అన్నారుపార్టీకోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులు మరియు కార్యకర్తలందరినీ స్మరణ చేసుకుంటూ, వారు చేసిన సేవలు గుర్తు చేసు కోవాలి అన్నారు .ఈ కార్యక్రమ%శీ% లో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొడ్డేడ భాస్కర్ రావు, మండల్ కార్యదర్శి పల్లి జ్యోతిష్ కుమార్, దొడ్డి రాము, ఆడారి సూర్యప్రకాశరావు,మరియు గ్రామ యువత పాల్గున్నారు.

## ఐదుగుర్ని ఆదుకొన్న భగత్ సింగ్ ట్రస్ట్.



కొత్తూరు ఏప్రిల్ 06(మేజర్ న్యూస్ ) కొత్తూరు మండలానికి చెందిన ఐదు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని స్థానిక భగత్ సింగ్ ట్రస్ట్ అందజేసింది.దిమిలి గ్రామానికి చెందిన రాగల రాజులమ్మ తన కుటుంబం తో విశాఖ వెళ్లి కూలి పనులు చేస్తూ కుటుంబ పోషణ సాగిస్తోంది.తన పెద్ద కొడుకు కళాశాల కు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో వాహనం ఢీకొని తీవ్ర గాయాలు పాలు కావడం తో చికిత్స కి తగిన ఆర్థిక స్తోమత లేకపోవడంతో భగత్ సింగ్ ట్రస్ట్ కు తెలిసిన వెంటనే విశాఖ వెళ్లి 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.కొత్తూరు మేదర వీధికి చెందిన బోడెమ్మ అనే మహిళకు ఎవ్వరు లేకపోవడం తో, ఇటీవల పచ్చకామెర్లు, టైఫాయిడ్ గురై ఆసుపత్రికి వెళ్లలేని స్థితి లో ఉన్నందున, అవసరమైన చికిత్స తో సహా భోజన సదుపాయం కల్పించారు.అదేవిధంగా కొత్తూరు కు చెందిన వడితన సాయమ్మ అనే వృద్ధురాలు,అంధురాలైన కుమార్తె శాంతి ఉన్నారు.ప్రభుత్వం నుండి వచ్చే పెన్షన్ తో జీవనం సాగిస్తున్నారు.వృద్ధురాలైన సాయమ్మ కాలు జారీ పడి మంచాన పడింది. ఇరుగు పొరుగు వారు ఆసుపత్రి కి తీసుకొని వైద్యం చేయించారు. విరిగిన కాలుకు చికిత్స చేయాలని డాక్టర్లు చెప్పడం వల్ల ఇరవై వేల రూపాయలు సహాయం చేశారు.భామిని మండలం పసికుడి గ్రామానికి చెందిన మువ్వల అప్పలనాయుడు కుమారుడు నూకరాజు ఇంటర్ పరీక్షలు రాసి మోటార్ సైకిల్ ప్రమాదంలో తలకు బలమైన గాయం తగిలింది. చేపలు పట్టీ అమ్మిన సొమ్ముతో చికిత్స చేయిస్తున్న ఫలితం లేకపోవడం వల్ల ఆసుపత్రికి కట్టాల్సిన సొమ్ము లేక పోవడం వల్ల 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.అదేవిధం పాతపట్నంమండలం చంగుడి గ్రామానికి చెందిన నిర్ణిజ దుర్గాప్రసాద్ చికిత్స కోసం 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు

# వాడవాడలా భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు.

కే కోటపాడు, ఏప్రిల్ 6 (మేజర్ న్యూస్)

మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఆదివారం జరిగాయి. అన్ని రామాలయాలు ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయాల్లో రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. చౌడువాడ రామాలయంలో జరిగే సీతారాముల కల్యాణ మహోత్సవానికి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రత్యేక ముఖ్య అతిథిగా విచ్చేసి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం మండలంలోని కె కోటపాడు, చౌడువాడ, గొండుపాలెం కొత్తూరు, మేడిచర్ల ,బత్తివానిపాలెం ,కింతాడ ,సింగన్న దొరపాలెం, కొండ్రపు వాని పాలెం, మర్రి వలస, శృంగవరం, సూది వలస, దాలి వలస,తదితర గ్రామాల్లో అన్నదానాలు జరిగాయి. పలుచోట్ల మహిళా కోలాటం భక్తి భజన కార్యక్రమాలు సీతారాముల ఊరేగింపు కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు



రొంగలి మహేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు డోకల లక్ష్మీనరసింహమూర్తి, పూడి నారాయణమూర్తి, బత్తి వెంకటరమణ, బత్తి శ్రీనివాసరావు, బత్తి తాతాజీ, దాడి ఏరుకు నాయుడు, రాజి శ్రీనివాసరావు, రాజీ సుదర్శన్, పైల గోపి, పైలా అమ్మాజీ, శరగడం సన్యాసినాయుడు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తలంబ్రాలు బియ్యపు గింజలపై శ్రీరామ నామం



మునగపాక ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ మండలంలో గ్రామంలో పాటిమీద వెలిసిన శ్రీ సీతారాముల దేవాలయంలో స్వామి వారి కళ్యాణం నకు తలంబ్రాలు బియ్యపు గింజలపై శ్రీరామ నామం వ్రాసిన 6,666 బియ్యపు గింజలను వేద పండితులు రఘు పంతులు, ఆలయ ప్రతినిధులకు కర్రీ వాసు యశోద దంపతులు అందజేశారు, ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా శ్రీరామనవమికి తలంబ్రాలు బియ్యపు గింజలపై శ్రీరామ నామం రాసి స్వామివారి కల్యాణంలో అందజేయడంలో నాకు సంతృప్తినిస్తుందని, దీనికిగాను నా భర్త, నా కుటుంబ సభ్యులు వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తూ దైవ కార్యక్రమాలలో పాల్గొనడం ఆనందుదాయకమని అన్నారు, ఆలయ కమిటీ ప్రతినిధులు బి సెట్టి భాస్కర్ కామేశ్వరరావు, మల్ల అనంతరావు, కర్రీ వాసు, బొడ్డేడ సూరి అప్పారావు, పొలమర శెట్టి గణేష్ ( పావని స్టూడియో), కాండ్రేగుల బ్రదర్స్, మల్ల గోవిందా, మల్ల రామ ప్రభు, తదితరులు పాల్గొన్నారు

# గంజి వారి రామాలయంలో వైభవంగా నవమి వేడుకలు

రావికమతం ఏప్రిల్6 మేజర్ న్యూస్: మండల కేంద్రం గెంజి వారి రామాలయంలో సీతారాముల కళ్యాణం అత్యంత శోభాయమానంగా నిర్వహించారు. ఆలయ పురోహితులు రామాంజనేయులు ఆధ్వర్యంలో హిందూ సాంప్రదాయ ప్రకారం ఆదివారం సీతా రాముల ఉత్సవ విగ్రహాలకు వివాహం జరిపించారు. దీనిలో భాగంగా కన్యాదానం, అప్పగింతలు, మాంగల్య ధారణ తదితర వేడుకలు భక్తులను ఆకట్టుకున్నాయి. సీతారాముల కళ్యాణాన్ని చూసేందుకు తరలివచ్చిన భక్తులకు అవసరమైన సౌకర్యాలను కమిటీ సమకూర్చింది. సాంప్రదాయం అనుసరించి వివాహ వేడుకల్లో పాల్గొన్న భక్తులు సీతారాములకు కానుకలు కూడా సమర్పించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ, రావికమతం సూపర్ ఎంపిటిసి వేపాడ



నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గెంజి ఈశ్వరరావు తెలుగు యువత అధ్యక్షులు ఉప్పలూరి నాగేశ్వరరావు, వేపాడ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కల్యాణం - పాల్గొన్న కేఎన్ఆర్ దంపతులు



గాజువాక, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్

హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ శ్రీరామనవమి అని గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు అన్నారు. జీవీఎంసీ 72 వ వార్డు పాతకర్ణవాని పాలెం రామాలయంలో బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు, జ్యోతి దంపతులు సతీసమేతంగా పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ శ్రీరాముడు పుట్టినరోజుని, కళ్యాణంను శ్రీరామనవమి గా పిలుచుకుంటాం అని అన్నారు. శ్రీరాముడు లోక కళ్యాణార్థం రామచంద్రుని అవతారం ఎత్తి లోకానికి ఎన్నో విలువలు నేర్పించారని, ఎంతో ఆదర్శప్రాయమైన జీవితాన్ని ప్రజలకు చూపించారు అన్నారు. ఒకే మాట ఒకే బాట అన్నట్టుగా సాగిన శ్రీ రామచంద్ర జీవితం నేటికీ ఎంతో మందికి అనుసరణీయంగా మారింది అన్నారు. గత 18 సవంత్సరాలు గా మా కోలనీ శ్రీ రామ ఆలయం లో మా చేతులు మీదుగా కళ్యాణం నిర్వహించడం మా అదృష్టం అన్నారు.ఉదయం నుండే స్వామి వారికి ప్రత్యేక పూజలు, హెూమాలు, అర్చనలు, నిర్వహిస్తున్నాము అని సాయింత్రం స్వామి వారి పురవీధుల్లో ఊరేగింపు ఉంటుంది అని అన్నారు. అనంతరం కమిటీ పెద్దలు కరణం కనకారావు , సిరసపల్లి అప్పారావు,కరణంరెడ్డి రాము, నూకరాజు తదితరులు 5000 మందికి అన్న ప్రసాదం పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు కరణం రామకృష్ణ,గొంతిన దేముడు,సురేష్ ,బిజేపి నాయకులు గూటూరు శంకరరావు , నాగేశ్వరరావు, దిలీప్,రమణ,భువనేశ్వరి,పద్మ, రోహిణి,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

రావికమతం ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం పార్టీ కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అర్జాపురం లో మండల బిజెపి అధ్యక్షుడు గూటాల చిన్న ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఇ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు తమ పార్టీ పేదలు, రైతులు, వృద్ధులు, సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్న నిరుపేదల పక్షాన పోరాడుతుందని గుర్తు చేశారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టినట్టు నుంచి సంక్షేమంతో పాటు, అభివృద్ధి, రక్షణ పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. ప్రపంచంలో భారతదేశాన్ని అగ్ర రాజ్యాంగ నిలిపేందుకు కేంద్ర క్యాబినెట్ నిత్యం వ్యూహ రచన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దంట్ల సత్యనారాయణ, సర్పంచ్ మడగల అర్జున తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



మునగపాక ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ మండలం లో నాగులపల్లి గ్రామంలో. శ్రీరామ నవమి. సందర్భంగా . శ్రీ శ్రీ శ్రీ సీతారాముల స్వామి కళ్యాణ మహెూత్సవంలో ప శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్. మాట్లాడుతూ. భక్తులు అందరికీ శ్రీరామనామి శుభాకాంక్షలు తెలియజేస్తూ. నియోజవర్గం ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో. అష్ట ఐశ్వర్యలతో ఆనందంగా జీవించాలని . శ్రీశ్రీశ్రీ సీతారాముల వారి చల్లని దీవెనలు. కరుణ కటాక్షం అందరికీ కలగాలని సుఖ సంతోషాలతో ఉండాలని కోరుచున్నాను,కార్యక్రమంలో దొడ్డి శ్రీనివాసరావు., టెక్కలి పరశురాం, మల్ల కాశి సురేష్,ఎల్లప్ప భాస్కరరావు, మల్ల కాలేశ్వరరావు. గోసాల గోవింద్,పలమరశెట్టి నూకాలయ్య. వీర మహిళ కే సరోజినీ, గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాములోరి కళ్యాణం



అరకులోయ, ఏప్రిల్ 6,మేజర్ న్యూస్:

అరకులోయ మండలంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఆదివారము ఘనంగా నిర్వహించారు.శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతా రాముల ఆలయాల్లో రాములోరి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా జరిపారు. శ్రీరామనవమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించేందుకు భక్తులు కుటుంబ సభ్యులతో దేవాలయాలకు చేరుకున్నారు. దీంతో సీతారాముల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సీతారాములను కొలిచేందుకు ఆలయాల్లో భక్తులు బారులు తీయవలసిన పరిస్థితి ఏర్పడింది.భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసాదం స్వీకరించారు. మండలంలోని కొత్తవలస,పానిరంగిని, మాడగడ దళపతిగుడ, ఎండపల్లివలస తదితర గ్రామాల్లోని సీతారాముల ఆలయాల్లో పూజా కార్యక్రమాలు జరిగాయి. శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని దేవాలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు,అన్న సమారాధన వంటివి దేవాలయాల కమిటీలు, భక్తులు ఏర్పాటు చేశారు.



## రామాలయం వద్ద ప్రసాదం వితరణ

ఆరిలోవ, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్

జీవీఎంసీ 13వ వార్డు ఎర్ని దుర్గ నగర్ లో శ్రీ సీతారాముల లక్ష్మణ సైత సాయి దేవాలయం వద్ద సీతారాముల కళ్యాణం సందర్భంగా చిలుకూటి అప్పలసూరి జ్ఞాపకార్థం సాయిరామ్ మెడికల్ షాప్, చిలుకూటి వరలక్ష్మి పులిహోర భక్తులకు పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమంలో నాయుడు పోలి క్లినిక్ డాక్టర్ ఆర్ఎస్ నాయుడు, యు వి నాయుడు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



ఆనందపురం ఏప్రిల్ 6 మేజర్ న్యూస్

ఆనందపురం మండలంలో బి పి కల్లాలు పరిధిలో డాక్టర్ లక్ష్మణ్ రాయల్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో పాదసారులు వాహనదారులకు హాస్పిటల్ కి వచ్చే వారికి అందరికీ దాహాన్ని తీర్చే విధంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని డాక్టర్ లక్ష్మణ్ తెలిపారు.

## భక్తులతో కిక్కిరిసిన నూకాంబిక ఆలయం.



అనకాపల్లి, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర ఇలివేల్పు అనకాపల్లిలో గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న కొత్త అమావాస్య, రాష్ట్ర జాతర మహోత్సవాల్లో భాగంగా మొదటి ఆదివారం అధిక సంఖ్యలు భక్తులు అమ్మవారిని తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్ లో భక్తులకు త్రాగునీరు , ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ వెంపల రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ బిఎస్ఎంకే జోగి నాయుడు,ఆలయ ధర్మకర్తలు సూరేసతీష్, దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , కోటమి నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డాదిలో ఘనంగా సీతారాముల కళ్యాణం



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:- వడ్డాది పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. అర్చకులు ఎం కృష్ణ శర్మ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ వేడుకను వైభవంగా నిర్వహించారు. అభిజిత్ లగ్నమందు దొండా రవి, దొండా సతీష్ కుటుంబ సభ్యులచే అర్చకులు సీతారాముల కల్యాణాన్ని వేడుకగా జరిపారు. కల్యాణ వేడుకను కనులారా తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.భక్తుల జైశ్రీరామ్ నినాదాలతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. అదే విధంగా స్థానిక కాపు వీధి,కొత్తూరు, ఎస్సీ కాలనీలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.భక్తులకు అన్నదానాలు చేశారు.

# అంగ రంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం.

### సీతారాములు ను దర్శించుకున్న పలాస ఎమ్మెల్యే శిరీష.

### భారీగా తరలివచ్చిన భక్త జనం.

పలాస,ఏప్రిల్ 06, మేజర్ న్యూస్.

పలాస రైల్వే కాలనీ లో గల శ్రీ సీతారామాలయం లో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది.రైల్వే స్టేషన్ రోడ్ లో గల సీతారామాలయంలో వేకువజాము నుంచే భక్తులు బారులుతీరారు.భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులకు దర్శనం కల్పించారు.మధ్యాహ్నం అన్నదానం నిర్వహించగా పలాస కాశీబుగ్గ జంట పట్టణాలతో పాటు పరిసర ప్రాంతాల్లో గల వేలాదిమంది భక్తులు అన్ని ప్రసాదాలు స్వీకరించారు.సాయంత్రం 6 గం టల నుంచి సీతారామకళ్యాణాన్ని నిర్వహించారు.ప్రత్యేక వేదిక తయారు చేసి బెంగుళూరు,రాజమండ్రి నుంచి రప్పించిన పళ్ళతో అలంకరణ చేసారు.దీంతో పాటుగా షిరిడి సాయిబాబాకు అత్యంత ఇష్టమైన శ్రీరామనవమి వేడుకలు బాబా ధ్యానవ మందిరంలో ఘనంగా నిర్వహించారు.మహిళలతో సామూహిక సాయి సత్య వ్రతాలు నిర్వహించగా అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష,ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు,డీఎస్పీ వి.వెంకటఅప్పారావు. పలాస ఆర్డీఓ జి.వెంకటేష్,తహశీల్దార్ టి.కళ్యాణచక్రవర్తి,ఎంపీడీఓ కె.వసంతకుమార్,సిఐ



పి.సూర్యనారాయ ణతో పాటు ప్రముఖులు సీతారాములు, షిరిడిసాయిబాబా మూర్తులను దర్శించుకున్నారు.వారికి రజతోత్సవం సందర్భంగా సత్కారాలు చేసి జ్ఞాపికలను మందిర కమిటీ కార్యదర్శి గిన్ని జయశంకర్ రెడ్డి అందించారు.ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను తెలిపారు.

ఆకట్టుకున్న భారీ అగరుబత్తి:

కాశీబుగ్గ పల్లివీధికి చెందిన రామభక్తులు నర్సింహమూర్తి తయారు చేసిన 25 అడుగుల భారీ అగరుబత్తి ఎంతగానో ఆకట్టుకుంది.సర్వేకర్రతో దీన్ని తయారు చేసి శ్రీరామనవమి నాడు దీన్ని వెలిగించారు. వినాయకమందిరం వద్ద ప్రత్యేక వేదికపై దీన్ని భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేయగా భక్తులు దీన్ని చూసి ఆశ్చర్యానికి గురయ్యారు.మొత్తం మందిరం ప్రాంగణమంతా అగరుబత్తి వాసనతో నిండిపోవడం విశేషం.

# 7న గిరిజన ప్రాంతాల్లో డిప్యూటీ సీఎం పర్యటన

అరకులోయ, ఏప్రిల్ 6,మేజర్ న్యూస్:

అరకులోయనియోజకవర్గంలో ఈనెల7వ తేదీ సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత కొణిదెల.పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. అధికారికంగా డిప్యూటీ సీఎం ఏజెన్సీ పర్యటన తేదీ ఖరారు కావడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యింది.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గిరిజన ప్రాంతాల్లో పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేశారు.డిప్యూటీ సీఎం పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేలా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.నియోజకవర్గం పరిధిలోని డుంబ్రిగుడ,అరకు లోయ మండలాల్లో విస్తృతంగా పర్యటించే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డుంబ్రిగుడ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు.కేంద్ర ప్రభుత్వం జన్మన్ పథకం కింద మంజూరు చేసిన 167 రహదారులకు ఆయన శంకుస్థాపన చేసి నిర్మాణ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారు.అదేవిధంగా ఆదిమ జాతి గిరిజనుల (పి వి టి జి) స్వగ్రామం పెదపాడు గ్రామాన్ని సందర్శించి అక్కడి ఆదిమ జాతి గిరిజన కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలను ఉప ముఖ్యమంత్రి అక్కడికక్కడే పరిష్కరించనున్నారు. డుంబ్రిగుడ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం కొణిదెల. పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని గిరిజనులను ఉద్దేశిం ప్రసంగిస్తారు.డుంబ్రిగుడ మండల పర్యటన కార్యక్రమాలు ముగిసిన అనంతరం అదే రోజు రాత్రి డిప్యూటీ సీఎం పర్యాటక అభివృద్ధి సంస్థ హరిత అతిథి గృహంలో బస చేస్తారు. మరుసటి రోజు 8వ తేదీ మంగళవారం సుంకరమెట్ట వుడెన్ బ్రిడ్జిని తిలకించిన అనంతరం ఏకో ప్రాజెక్ట్ కింద చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. అనంతరం రోడ్డు మార్గంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విశాఖపట్నం కు బయలుదేరి వెళతారు.జనసేన పార్టీ అధినేతగా అనేకసార్లు గిరిజన ప్రాంతాల్లో పర్యటించిన కొణిదెల.పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో ఈసారి పర్యటించి గిరిజనులతో ముఖాముఖిగా మాట్లాడే విధంగా ఏర్పాట్లు జరిగాయి

# చిన్న బజార్ వద్ద వేడుకగా సీతారాముల కళ్యాణం.

అనకాపల్లి, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్: స్థానిక మెయిన్ రోడ్ లోని చిన్న బజార్ వద్ద కొలువైన శ్రీ సీతారామ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఆలయం వద్ద సీతారామ కళ్యాణ మహోత్సవం ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుండి తీసుకువచ్చిన స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకాలు గావించి పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమర శెట్టి రాంకీ, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు తదితరులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, పార్లమెంట్ ఆఫీస్ ఇంచార్జ్ విజయ నాయుడు పలువురు పట్టు వస్త్రాలు, కర్పూరం





దండలు, పూలదండలు సమర్పించారు. ఈ కళ్యాణంలో ప్రవీణ్ కుమార్ నీలిమ దంపతులచే కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ విందు భారీ అన్న సమారాధన ప్రారంభమైంది. శ్రీ సాయి నాట్యమండలి, శిరీష ర్యాలీ శిష్యబృదం జానపద నృత్య ప్రదర్శన, తిమ్మా పాత్రుని చక్రవర్తి ఆధ్వర్యంలో అన్నమాచార్య వాగ్దేయ వరదాయని బృంద సభ్యురిచే సంకీర్తనలు, కోలాటకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాశ్వత గౌరవ అధ్యక్షులు కొణతాల జగన్నాధ రావు నాయుడు, అధ్యక్షులు కె నారాయణ రావు మాస్టారు, కార్యదర్శి సిరసపల్లి సూరిబాబు, కోశాధికారి దాసిరెడ్డి వెంకటేశ్వరరావు, సత్తివాడ దుర్గారావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు తిమ్మ పాత్రుని వెంకటేష్, కార్యదర్శి సిరసపల్లి రాజు, కోశాధికారి పాముల ప్రసాద్, ఆలయ కన్వీనర్ పచ్చర్ల వెంకట అప్పారావు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా లయన్స్ క్లబ్ నరసన్నపేట సిల్వర్ జూబ్లీ వేడుకలు..

**- లయన్స్ క్లబ్ సేవలు వెలకట్టనివి.**

**- లయన్ డిఎస్ఎస్వి. వర్మ.**

**- నరసన్నపేట లైన్స్ క్లబ్ సేవలు అమోఘం.**




నరసన్నపేట ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ :

శ్రీకాకుళం జిల్లా లయన్స్ క్లబ్ సేవలు వెలకట్టనివని లయన్ డిఎస్ఎస్వి. వర్మ అన్నారు. నరసన్నపేట లయన్స్ క్లబ్ మిలీనియం స్థాపించి 25 ఏళ్లు అయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ పండగను వేడుకగా అంగరంగవైభవంగా జరిగాయి. స్థానిక సత్య ఫంక్షన్ ప్లాజాలో లయన్స్ 31 రీజియన్ వన్ రీజనల్ కాన్ఫరెన్స్, రీజియన్ చైర్మన్ లయన్ వివి. రంగనాథ్ పిఎంజెఎఫ్ నేతృత్వంలో లయన్స్ క్లబ్ నరసన్నపేట ఆతిధ్యంలో జరిగిన కార్యక్రమలో పూర్వపు లయన్స్ గవర్నర్ లు లయన్ డివిఎస్ .రాజు, లయన్ డిఎస్ఎస్వి. వర్మ , ప్రస్తుత రెండవ వైస్ గవర్నర్ లయన్ కెవి. సుబ్బరాజు ఇతర లయన్ రీజియన్ చైర్మన్ లు, జోన్ చైర్మన్ లు, రీజియన్ 1 పరిధి లో 11 క్లబ్స్ నుండి 150 మందికి పైగా లయన్స్ సభ్యులు హాజరయ్యారని నరసన్నపేట అధ్యక్షులు రమణసాహు తెలిపారు. ఇందులో భాగముగా వర్మ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో అన్నిటికీ ధీటుగా ఉండటమే లయనిజమని, ఇదే ఉత్సవాహంతో ముందుకు వెల్తూ, శ్రీకాకుళం జిల్లా స్థానాన్ని మొదటి స్థానంలో నిలిచేవిధంగా కొనసాగాలన్నారు. విశిష్ట సేవలందించిన లయన్స్ సబ్యులకు అవార్డ్స్ తోపాటు, ప్రతి లయన్స్ కు 60 రీజినల్ అవార్డ్ ను, ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించారు. లయన్ నటుకుల. మోహన్ , లయన్ బాల గంగాధర్, లయన్ వివి.సోమేశ్వర రావు, కాన్ఫరెన్స్ చైర్మన్ లు వ్యవహరించిన ఈ కార్యక్రమంలో...చిన్నారుల శాస్త్రీయ నృత్యాలు అందరినీ అలరించగా, ముఖ్య వక్తలు లయన్స్ క్లబ్ ల అవసరాన్ని , సేవకు సమాజంలో గల గుర్తింపును వివరించారు.లైయన్స్ క్లబ్ రీజనల్ కాన్ఫరెన్స్ సమావేశం వక్తలు అభిప్రాయపడ్డారు. లయన్ నటుకుల మోహన్ , లయన్ బాల గంగాధర్ లయన్ వి వి సోమేశ్వర రావు కాన్ఫరెన్స్ చైర్మన్ లుగా వ్యవహరించిన ఈ కార్యక్రమం లోచిన్నారుల శాస్త్రీయ నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ సభ్యులు సామాజిక సేవా రంగంలో తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నరసన్నపేట లైన్స్ క్లబ్ ప్రస్తుత ముందంజలో ఉందని, అనేక సేవా కార్యక్రమాలు అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం ద్వారా ప్రజల్ని చైతన్యవంతం చేస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమణ సాహూను అభినందించిన జిల్లా లయన్స్ క్లబ్ కార్యవర్గము. లయన్స్ క్లబ్ ల అవసరాన్ని , సేవ కు సమాజం లో గల గుర్తింపు ను వివరించారు. నరసన్నపేట లయన్స్ క్లబ్ మిలీనియం స్థాపించి 25 ఏళ్లు అయిన సందర్భం గా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాల్లో విశిష్ట సేవ చేసిన లయన్స్ క్లబ్స్ అధ్యక్షులకు సభ్యులకు కు, విశిష్ట సేవ చేసిన వివిధ లయన్స్ కు 60 రీజినల్ అవార్డ్స్ ను ,రీజియన్ చైర్మన్ లయన్ వి వి రంగనాథ్ , ముఖ్య అతిథుల చేతుల మీదు గా ఇవ్వడం జరిగింది.కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి రమణ సాహు, కె సాయిరాం, కె వైకుంఠరావు , రీజియన్ సెక్రటరీ సాయి శ్రీనివాస్ శర్మ లయన్స్ క్లబ్ సభ్యులు డా “ గొలివి మోహన్ , ఊన్న వేంకటేశ్వర రావు, కే ఎల్ ఎన్ మూర్తి , స్వామిబాబు, కె రమేష్, పి రమేష్, రత్నాజీ, డా “ అనిల్, డా “ గురునాథ్, గోండు సత్యం, నాగరాజు , పూర్ణా నాగరాజు, తూముల శ్రీను, పి రాజారావు, టి రంగా, సదాశివుని కృష్ణ , నానాజీ ఘద్దే, డా “ ఝూన్సీ, గుడ్ల కృష్ణ, ఇంకా అనేక మంది లయన్స్ క్లబ్ అధ్యక్షలు, కార్యదర్శులు, కోశాధికారులు, ఆర్సీ, జెడ్సి, కాన్ఫరెన్స్ కమిటీ సభ్యులు, ఇతర లయన్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తానాం ,పరవాడలో ఘనంగా శ్రీరామనవమీ వేడుకలు



పరవాడ, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:

సీతారాముల కళ్యాణం శ్రీరామనవమి వేడుకలను తానం లోనూ పరవాడలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తానం లో నిర్వహించిన వేడుకలలో సీతారాముల కళ్యాణం లో సర్పంచ్ కన్నూరు వెంకటరమణాదేవి దంపతులు పాల్గొని సీతారామ స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించారు. గ్రామంలో భక్తులకు స్వామి అమ్మవారి దర్శనమునకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి మధ్యాహ్నం కార్యక్రమాన్ని నిర్వహించారు. పరవాడ గ్రామంలో శ్రీ రామ నవమి పర్వదిన శుభ సందర్భంగా రామాలయం ప్రాంగణంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండువగా శ్రీ సీతారాముల కల్యాణం పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా కళ్యాణోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు దంపతులు సీతారాముల కల్యాణోత్సవాలలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమం వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడటంలో రామున్ని మించిన వారు లేరన్నారు. సీతారాముల పవిత్ర బంధం భావితరాలకు ఆదర్శమని, శ్రీరాముడు కష్టాల్లో మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారని , అలాగే ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలి అన్నారు. శ్రీ రాముడు పాటించిన ధర్మం, అందించిన సుపరిపాలన , లోక కల్యాణం కోసం ఎన్నో త్యాగలకోర్చిన సీతారాముల బంధం అజరామరం అని, ప్రజల మాటకు విలువనిచ్చిన పాలన తో ఆనాడే ప్రజాస్వామ్య ప్రాధాన్యతను తెలియచేసాడు శ్రీ రామచంద్రుడు అని గుర్తు చేశారు. శ్రీరాముని అనుగ్రహంతో అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాధించలని,సీతారాముల విశిష్టతను కొనియాడారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ఆనందంతో పాడిపంటలతో వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. అలాగే ఆ సీతారాములు ఆశీస్సులు గ్రామ ప్రజలందరి పై ఎల్లప్పుడూ సుభిక్షంగా ఆనందోత్సాహాల మధ్య సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ప్రశాంత్ దంపతులు, పరవాడ మాజీ సర్పంచ్ పైల అప్పారావు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, టి.డి.పి అధికార ప్రతినిధి పైల రామ చంద్రరావు, గ్రామ పెద్ద పైల పోతు నాయుడు, వార్డు మెంబెర్లు పైల అప్పలనాయుడు సత్యవేణి, గండి ఈశ్వరరావు, పైల వెంకట రావు, వర్రీ లక్ష్మీ , పైల హరీష్, పైల టి.వి అప్పారావు, సిరిపురపు అయ్యబాబు, వర్రీ హరి, గ్రామ ప్రజలు , భక్తులు తదితరులు పాల్గొన్నారు

# వడ్డాదిలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



బుచ్చియ్యపేట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:- వడ్డాదిలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.స్థానిక బిఎన్ రోడ్డు పక్కన ప్రత్యేకంగా జెండా దిమ్మ నిర్మించి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దివంగత బిజెపి సీనియర్ నేత దొండా వెంకటేష్కు పార్టీ నేతలు నివాళులు అర్పించారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామరాజు, చోడవరం కన్వీనర్ కె రమణమూర్తి మాట్లాడుతూ ప్రధాని మోడీ సారధ్యంలో దేశం అన్ని రంగాలలో దూసుకు వెళ్తుందన్నారు.బిజెపి అధికారం చేపట్టాకే ప్రపంచ దేశాలలో భారత దేశానికి గుర్తింపు లభించింది అన్నారు.బిజెపి సిద్ధాంతాలను హిందూ వాదాన్ని ప్రపంచంలో అనేక దేశాల్లో అమలు చేస్తున్నారన్నారు. మాజీ సర్పంచ్ సీతా వెంకటరమణ, మండల బిజెపి కార్యదర్శి దొండా నానాజీ,దూది రాజేష్,చిన వెంకయ్య దొర,అయ్యన్న దొర, మణికంఠ, ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణాపురం లో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

పద్మనాభం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:

మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం సీతారాముల వారి కల్యాణోత్సవాలు ఘనంగా జరిగాయి. పద్మనాభం మండలంలోని కృష్ణాపురం గ్రామంలో గ్రామ పెద్దలు మరియు యువత ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణోత్సవాలలో పలువురు దంపతులు పాల్గొని సీతారాముల వారి ఆశీస్సులు పొందారు. సీతారాముల వారి ఊరేగింపు కార్యక్రమంలో గ్రామంలో ఉన్న యువత మరియు ప్రజలు అత్యంత భక్తి,శ్రద్ధలతో పాల్గొనడం జరిగింది.కొత్త కొవ్వాడ,పాత కొవ్వాడ, అయినాడ, విలాస్ ఖాన్ పాలెం, మద్ది, రెడ్డిపల్లి, పాండ్రంగి గ్రామాలలో కళ్యాణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించగా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఇదిలా ఉండగా శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండలంలోని కృష్ణాపురం,కొత్త కొవ్వాడ, పాత కొవ్వాడ, అనంతవరం, గంధవరం, రెడ్డిపల్లి, బి ఆర్ తాళ్లవలస, విలాస్ ఖాన్ పాలెం, మద్ది గ్రామాలలో భక్తులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కృష్ణాపురం లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పద్మనాభం మండల టిడిపి మాజీ అధ్యక్షులు కాళ్ల నగేష్ కుమార్, సర్పంచ్ మొకర లక్ష్మి భవాని,ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీ నాయుడు, సుంకర అచ్చెలనాయుడు , టీఎన్ఎఫ్ అధ్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడు,సుంకర పైడినాయుడు, మాజీ ఎంపీటీసీ బొడ్డు శ్రీను, సుంకర నారాయణరావు,గాడు అప్పలరాజు, కంటుబోతు ఎర్రినాయుడు మరియు తదితరులు సీతారాముల కళ్యాణం ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## బిజెపి పార్టీ గొప్పతనాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**- బిజెపి జెండాను ఆవిష్కరించిన నాయకులు.**

**- ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.**



టెక్కలి మేజర్ న్యూస్:06 బిజెపి పార్టీ గొప్పతనాన్ని ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో గ్రామాలకు వెళ్లి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బిజెపి జెండా ఆవిష్కరణ ఇన్చార్జ్ మనోజ్ కుమార్ అన్నారు. టెక్కలి మండలం అధ్యక్షులు జర్జాన రాంజీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని విక్రమ్ పురం లోప్రధాన కార్యదర్శి నీతీంటి రాజారావు విక్రమ్ పురం గ్రామంలో మరియు ఎన్టీఆర్ నగర్, ఆది ఆంధ్ర వీధి, తిర్లంగి గ్రామాలలో ఏర్పాటు చేసిన బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేయడంతో పాటు వారి ప్రాణ త్యాగాలు ఫలితమే నేడు ఈ భారతీయ జనతా పార్టీ దేశంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని వివరించారు. బిజెపి పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా పూర్వబిజెపి జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి దేశం కోసం ధర్మం కోసం దేశ భవిష్యత్తు కోసం పనిచేస్తూ పేదల పక్షాన నిలబడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కో కన్వీనర్ నడుపూరు లక్ష్మీనారాయణ, మండల పూర్వ అధ్యక్షులు గూన మీనా కుమార్,బిజెపి యువ మోర్చ్ జిల్లా బూరె నరేంద్ర చక్రవర్తి, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ లింగరాజు, ఎస్టి మోర్చ్ అధ్యక్షులు జర్నీ పరమేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు ఉమా బాబు, నాగేంద్ర, యువ మోర్చా రమేష, దుపాన రాజ కుమార్, పార్టీనాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లు ఆయా పోస్టుల ఖాళీల భర్తీకి ప్రకటన

పరవాడ, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ :

సబ్బవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పరవాడ సబ్బవరం మండలాల్లో అంగన్వాడీలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు సిడిపిఓ లలిత కుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులకు 2024 జూన్ జూలై 1వ తేదీకి 21 సంవత్సరం నుండి 35 ఏళ్లలోపు ఉన్న మహిళలు అర్హులని అన్నారు. వయసుకు తగ్గ ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు లేనప్పుడు 18 ఏళ్ల లోపు వారిని పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. దరఖాస్తులు ఈనెల( ఏప్రిల్) 17 తారీకు సాయంత్రం ఐదు గంటల లోగా శిశు అభివృద్ధి పథకం అధికారిని ,ఐసిడిఎస్ ప్రాజెక్ట్ , సబ్బవరం కార్యాలయానికి నేరుగా లేదా రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించగలరని కోరారు. కాగా పోస్టులు వివరాలను తెలుపుతూ పరవాడ మండలంలో పోలిరెడ్డి పాలెం అంగనవాడి కార్యకర్త ,దెబ్బపాలెం ఆయా ,లంకలపాలెం ఆయా, పొన్నూరు అగ్రహారం ఆయా, దేశపాత్రునివానిపాలెం 1 ఆయా, ముత్యాలమ్మ పాలెంలో ఆయా, తాడి కొత్త కాలనీ మినీ కార్యకర్త, సబ్బవరం మండలంలో అయ్యన్నపాలెం లో ను,అసకపల్లి ,పెద యాతపాలెం లలోను ఆయా పోస్టులకు గ్రామాలలో ఉంటున్న వారే ఆయా పోస్టులకు రిజర్వేషన్ల ఆధారంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు .మరిన్ని వివరాలకు సబ్బవరం ఐసిడిఎస్ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయనున్నారని తెలిపారు.

## నేటి నుండి వడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇంటర్ అడ్మిషన్స్



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్: మండలంలో వడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 7వ తేదీ నుండి ఇంటర్ ఫస్ట్ ఇంటర్ అడ్మిషన్స్ ప్రవేశాలకి అడ్మిషన్స్ తరగతులు ప్రారంభమవుతాయని ప్రిన్సిపాల్ వైవీల్ అన్నపూర్ణ తెలిపారు. ఈ నెల 1నుండి సెకండ్ ఇంటర్ తరగతులు కొనసాగుతున్నాయన్నారు. ఎన్సిఈఆర్టి గైడెన్స్ ప్రకారం ఫస్టయిర్ సిలబస్ మారుతుందన్నారు. ఈ ఏడాది నుండి ఫస్టయిర్ విద్యార్థులు ఆప్షనల్ గా మరో సబ్జెక్టును ఎంచుకోవచ్చు అన్నారు.బైపిసిలో మ్యాథ్స్,ఎంపీసీలో బయాలజీ, సీఈసి, హెచ్ఇసి విద్యార్థులు కూడా అదనపు సబ్జెక్టు తీసుకోవచ్చు అన్నారు.తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో బోధన ఉంటుందన్నారు.వివిధ జాతీయ,రాష్ట్రీయ పోటీ పరీక్షలకు విద్యార్థులకు కోచింగ్ ఇస్తామన్నారు.ఉచితంగా పోటీ పరీక్షల పుస్తకాలు,నోట్ బుక్స్, బ్యాగులు,మధ్యాహ్న భోజనం,ఆర్వో ప్లాంట్ ద్వారా త్రాగునీరు,విశాలమైన క్రీడా స్థలం, డిజిటల్ విద్యాబోధన వంటి సదుపాయాలు తమ కళాశాలలో ఉన్నాయన్నారు. ఈ ఏడాది నుండి బాలికలకు ఉచిత వసతి కూడా కల్పిస్తామన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకొని తమ కళాశాలలో చేరాలని ప్రిన్సిపాల్ తెలిపారు

### పొట్టిదొరపాలెం లో ఘనంగా సీతాదేవి సారె ఊరేగింపు



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:

మండలంలో పొట్టిదొరపాలెంలో శ్రీరామనవమి సందర్భంగా సీతాదేవి అమ్మవారికి గ్రామస్తులు సారె సమర్పించారు. ఆదివారం ఉదయం కళ్యాణోత్సవం నిర్వహించి, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. అలాగే సాయంత్రం సీతారాములను పల్లకిలో మోస్తూ సీతాదేవికి సారెతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి పసుపు, కుంకుమ, చీర, జాకెట్ పండ్లు, వివిధ రకాల స్వీట్లతో గ్రామ పురవీధులలో ఊరేగింపు చేపట్టారు. జై శ్రీరామ్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పరవాడలో ఘనంగా బిజెపి 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పరవాడ, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్: మొదటిసారిగా పరవాడలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు .ఆదివారం గ్రామంలో గల సంత బయలు వద్ద ఆదివారం పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక నాయకులు కూ%శీ%ద్రపు సోమనాయుడు ఆధ్వర్యంలో బిజెపి జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టాభి ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గండి నమో బాబు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ముత్యాల అప్పారావు, మండల అధ్యక్షులు పిళ్ళా సతీష్ పాల్గొని ప్రసంగించారు. పార్టీ జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి. బోనంగి సర్పంచ్ కల్పన రాజశేఖర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లు బంతికోరు గోవింద్, కురచ సరస్వతి, వైస్ ప్రెసిడెంట్ పి. సత్యారావు, బిజెపి జిల్లా యువమోర్చా కార్యదర్శి మోస రామకృష్ణ, స్థానిక నాయకులు నూకరాజు, సోమశేఖర్, నాగరాజు, అజయ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు



# అయితంపూడి మరిడిమాంబ ఆలయం దగ్గర మోటారు పంపు



### సెట్లు ను ఏర్పాటు చేసిన జడ్పిటిసి దొండా రాంబాబు

బుచ్చయ్యపేట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:-

అయితంపూడి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మరిడిమాంబ ఆలయానికి జడ్పిటిసి దొండా రాంబాబు తన సొంత నిధులు రూ. 1.25లక్షలతో మోటారు, పంపు సెట్లను విరాళంగా అందించారు. సంబంధిత మెటీరియల్ను ఆదివారం సర్పంచ్ పెద్దాడ నాయుడికి, కమిటీ సభ్యులకు అందజేశారు. ఇప్పటికే ఆలయం నిర్మాణ స్థలం వద్ద తన జడ్పిటిసి గ్రాంట్ నుండి రూ.లక్షతో త్రాగునీటి బోరు ఏర్పాటు చేశారు. ఆలయ నిర్మాణానికి ఈ బోరు ఎంతో ఉపయోగపడుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.జడ్పిటిసిని గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్తులో ఆలయ నిర్మాణానికి మరింత సహకారం అందిస్తానని ఈ సందర్భంగా జడ్పిటిసి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిబ్బిడి, కేపీ అగ్రహారం సర్పంచ్లు పేదిరెడ్ల మాణిక్యం బాషా, గోపిశెట్టి శ్రీనివాసరావు, పోలేపల్లి నాగేషు, రమేష్, గ్రామ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ వియ్యపు నాగరాజు కు ఘన సత్కారం

బుచ్చయ్యపేట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్: మండలంలో నేతవానిపాలెం గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ రిపోర్టర్ వియ్యపు నాగరాజు రిపోర్టర్ గా నిర్వహిస్తున్న విధులు రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజల పక్షాన ఎంతో సక్రమంగా నిర్వహిస్తున్నారని జడ్పిటిసి దొండా రాంబాబు అన్నారు. అనంతరం నాగరాజు ను ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పిటిసిల ఫోరం అధ్యక్షులు దొండా రాంబాబు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గొంపా చినబాబు, దిబిడి సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం భాష, కె.పి అగ్రహారం సర్పంచ్ గోపిశెట్టి శ్రీను, అయితంపూడి సర్పంచ్ పెద్దాడ నాయుడు, అయితంపూడి గ్రామ పెద్దలు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.



### శాంతిభద్రతల పరిరక్షణకై పోలీసుల హెచ్చరిక

పోలాకి, ఏప్రిల్ 06, మేజర్ న్యూస్:-



మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిష్ట చర్యలు చేపట్టమని ఎస్ఐ జి.రంజిత్ తెలిపారు. పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణ, సంఘ విద్రోహచర్యలు అరికట్టే దిశగా పోలీస్ శాఖ కఠినమైన నిర్ణయాలు తీసుకుందన్నారు. పోలీసుల రాత్రి సమయంలో గస్తీ, పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇకనుంచి రాత్రి 11:00 తర్వాత ఎటువంటి కారణం లేకుండా రోడ్లపై తిరిగితే చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామన్నారు.

## కుటుంబ సభ్యులతో శ్రీరామక్షేత్రాన్ని దర్శించుకున్న మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్: మండలంలోగల నిమ్మాడ శ్రీరామమందిరంను రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం దర్శించుకొని శ్రీ సీతారామ కళ్యాణం కుటుంబ సభ్యులతో నిర్వహించిచ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఇదే గ్రామంలో గల శ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, న్యాయవాధి కింజరాపు అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.